మన క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati
సంపుటి: 01 | సంచిక 159 | బుధవారం 14 మే 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-







# కేటీఆర్‌కు పగ్గాలిస్తే సహకరిస్తా



2 లో

- రైతుల ధాన్యం గాలికి.. సీఎం అందాల పోటీలకు
- నా లీడర్ కేసీఆర్.. పార్టీకి నిబద్ధతతో ఉన్నాను
- ఐదు లక్షల టన్నుల ధాన్యం నిల్వ.. రైతులకు రూ.4,000 కోట్లు బకాయి
- సీఎంకు అందాలపై ఉన్న శ్రద్ధ.. రైతులపై ఎందుకు లేదు
- కేసీఆర్ గీసిన గీత దాటను.. క్రమశిక్షణ గల కార్యకర్తను: హరీశ్ రావు

తెలంగాణలో రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, రైతులు తమ పంట అమ్ముకోవడానికి యుద్ధం చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. "ధాన్యం రాశులు వానకు తడుస్తున్నా, ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు జాప్యం జరుగుతోంది. రైతులకు రూ.4,000 కోట్ల బకాయి ఉంది. రైతు బంధు సాయంలో కూడా ఆలస్యం కొనసాగుతోంది," అని ఆవేదన వ్యక్తం చేశారు.
సీఎం ధాన్యంలో తరుగు తీసరాదని అసెంబ్లీలో ప్రకటించినా, క్వింటాలుకు 10 కిలోల వరకూ తరుగు వేస్తున్నారని ఆరోపించారు. మహబూబాబాద్‌లో ఓ రైతు మరణించడం, మరికొంత మంది ఎండలో కూర్చుని మరణించడాన్ని ప్రభుత్వ హత్యలుగా అభివర్ణించారు. రైతు కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఇళ్లల్లోకి దూరి మరి చంపేస్తాం

- ధర్మ సంస్థాపన కోసం ఆయుధం
- శాంతి కోసం శక్తి చూపాం
- ఆపరేషన్ సిందూర్ విజయం -భారత సైన్యానికి మోదీ సెల్యూట్
- "భారత్ మాతాకీ జై" నినాదం యుద్ధ క్షేత్రాల్లో మార్మోగుతోంది
- 15 నిమిషాల్లో శత్రువు చిత్తు
- ఉగ్రవాదాన్ని, దానికి సహాయకులను వేరుగా చూడం
- న్యూక్లియర్ బ్లాక్‌మెయిల్‌కు ఊతం ఉండదు: పాక్‌పై మోదీ హెచ్చరిక
- పౌర విమానాల వెనక దాగిన పాక్ కుట్రలపై మోదీ స్పందన
- "ఈ దాడి చరిత్రగా నిలుస్తుంది- మోదీ



2 లో

అదంపూర్ ఎయిర్‌బేస్‌ను విజిట్ చేసిన ప్రధాని మోదీ అక్కడ జరిగిన కార్యక్రమంలో సైనికుల్ని ఉద్దేశించి ప్రసంగించారు. భారత్ మాతా కీ జై అన్నది కేవలం నినాదం కాదు అని, దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసే సైనికుల ప్రతిజ్ఞ అని పేర్కొన్నారు. మన డ్రోన్లు, మిస్సైళ్లు శత్రు దేశాన్ని తాకినప్పుడు, వాళ్లకు భారత్ మాతా కీ జై వినబడుతుందన్నారు. అణ్వాయుధ దాడి చేస్తామని బెదిరింపులకు పాల్పడిన వాళ్లను మన సైనిక బలగాలు చుట్టేశాయని, అప్పుడు మన శత్రువులకు భారత మాతా కీ జై నినాద ప్రాముఖ్యత అర్థమైందన్నారు. మీరు చూపిన తెగువ, ధైర్యసాహసాలను అభినందించేందుకు ఇక్కడకు వచ్చినట్లు ప్రధాని మోదీ తెలిపారు.
మీరు చూపిన ధైర్యాన్ని భవిష్యత్తులో చరిత్రగా చెప్పుకుంటారన్నారు . మన ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్‌కు సెల్యూట్ చేస్తున్నట్లు చెప్పారు. మనం ప్రదర్శించిన సాహసం వల్లే.. ప్రపంచ దేశాలకు ఆపరేషన్ సింధూర్ సక్సెస్ వినిపించిందన్నారు.
మనది గౌతమ బుద్ధుడు, గురు గోబింద్ సింగ్ పుట్టిన పుణ్యదేశమని, మన శత్రువులు మన సైనిక బలగాలను మరిచి మనల్ని సవాల్ చేశారన్నారు. భారత్‌పై కన్ను వేస్తే నాశనం తప్పదని.. ఉగ్రవాదానికి ఊతం ఇచ్చే దేశాలు గ్రహించాయన్నారు. పాకిస్థాన్ ఆర్మీని మన త్రివిధ దళాలు చావు దెబ్బతీశాయని, శత్రు దేశానికి దాని స్థానాన్ని చూపించాయన్నారు. మన డ్రోన్లు, మిస్సైళ్లు చేసిన ఆపరేషన్‌ను చూసి.. పాకిస్థాన్‌కు చాలా కాలం నిద్ర పట్టదన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో మనం మన ఆత్మవిశ్వాసాన్ని పెంచుకున్నామన్నారు. ప్రజల్లో ఐకమత్యం పెరిగిందన్నారు. పాకిస్థాన్ లోపల ఉన్న ఉగ్రవాద కేంద్రాలను ఐఏఎఫ్ టార్గెట్ చేసిందని, చాలా వేగంగా, కచ్చితత్వంతో ఆ దాడి జరిగిందని, శత్రు దేశం ఆ దాడితో స్టన్ అయ్యిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.
పాకిస్థాన్ విషయంలో మన లక్ష్మణ రేఖ క్లియర్‌గా ఉందని, ప్రతి ఉగ్రవాద దాడికి.. బలమైన రీతిలో రిప్లై ఉంటుందన్నారు. ఉగ్రవాదానికి అండగా ఉన్న గాడ్‌ఫాదర్ దేశాలను, స్పాన్సర్ దేశాలను వేరుగా చూడబోమన్నారు

# దేశంలోనే అద్వితీయమైన పథకం - రాజీవ్ యువ వికాసం

## : డిప్యూటీ సీఎం భట్టి

- రాజీవ్ యువ వికాసం యువతకు వరం
- స్వయం ఉపాధికి దిక్సూచి- జూన్ 2న శాంక్షన్ లెటర్లు
- టీఆర్ఎస్ విఫలమైంది - కాంగ్రెస్ పథకాలతో ముందడుగు
- సివిల్ స్కోర్‌తో సంబంధం లేదు
- ఊహలకతీతంగా ఉన్న పథకం - డిప్యూటీ సీఎం భట్టి



2 లో

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం, టేకులపల్లి మండలాల్లో పర్యటించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దేశంలో ఎక్కడా లేని విధంగా రాజీవ్ యువ వికాసం పథకం తెచ్చాం" అని చెప్పారు.
"ఈ పథకం యువతకు స్వయం ఉపాధికి నాంది. వారి స్వాప్నిక యాత్రకు మొదటి అడుగు. టీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులకు ఎలాంటి భృతి లేకుండా కాలం గడిచింది," అని మండిపడ్డారు.
భట్టి విక్రమార్క వివరించిందాకా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 5 నెలల్లోనే 52 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ పూర్తయిందని, మిగిలిన ఉద్యోగాల కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని తెలిపారు.

# మే 14 ప్రతీకార దినోత్సవం..!



2 లో

- 2021 మే 14న నాపై రాజద్రోహం కేసు పెట్టి ఏం చేసారో అందరికీ తెలుసు..అదే వాళ్ల చావుకు వచ్చింది..
- నా రచ్చబండ ద్వారా వాళ్లు ఎంత పనికిమాలిన వాళ్లో స్పష్టంగా చెప్పా..
- మే 14న ప్రతీకార దినోత్సవాన్ని నిర్వహిస్తూన్నా.. అందరూ రావాలని ఆహ్వానం..- రఘు రామ కృష్ణంరాజు

# అప్పటి వరకు నీళ్లు లేవు

- ఉగ్రవాదం ఆపే వరకు పాకిస్తాన్‌కి నీళ్లు ఇచ్చేది లేదు..
- "సింధు జలాల ఒప్పందం"పై భారత విదేశాంగ శాఖ..

2 లో

# రాష్ట్రంలో నారావారి నరకాసుర పాలన నడుస్తుంది..

- వైసీపీ మహిళా కార్యకర్తలు నారావారి నరకాసుర వధ చేసేందుకు నడుం బిగించాలి..
- మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత ఆర్కే రోజా కామెంట్లు..

2 లో

# సంప్రదాయాలను దెబ్బతీస్తే సహించేది లేదు.. మంత్రి సీతక్క



2 లో

కుల సంప్రదాయాలను దెబ్బతీస్తే సహించేది లేదని జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ, పంచాయత్ రాజ్ మంత్రి సీతక్క అన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఆదివాసీల మూడు రోజుల శిక్షణ ముగింపు మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్ లో మంగళవారం నిర్వహించగా, ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనాదిగా ఆదివాసులు కుల, సంప్రదాయ కట్టుబాట్లకు కట్టుబడి ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదివాసుల హక్కుల కోసం పోరాడుతుందని, కాంగ్రెస్ తోనే అన్ని సాధ్యమైతాయని ఆమె చెప్పారు. అనాదిగా ఆదివాసీలు అడవుల్లో ఉంటూ ఆచార కట్టుబాట్లతో మెలుగుతున్నారని ఆమె తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కావాలి..

- తెలంగాణను పీడిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలి..
- హామీలు అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ప్రజలకు తెలపాలి..
- కాంగ్రెస్ అరాచకాలను ఒక్క బీఆర్ఎస్ పార్టీ ఎదుర్కొంటుంది: కేటీఆర్




2 లో

ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో నిర్వహించిన కీలక సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని పీడిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కావాలి అని పిలుపునిచ్చారు. హామీలు అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ప్రజలకు వివరించండి అన్నారు. వాగు దాటే దాక ఓడ మల్లన్న.. వాగు దాటినంక బోడి మల్లన్న అన్నట్టు రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన ఉందన్నారు. వరంగల్ సభతో కాంగ్రెస్ అంతానికి ఆరంభం మొదలైంది..

# నేటి మాట

నేడు అవసరం లేనివి కొంటే రేపు అవసరం ఉన్నవి "అమ్ముకోవలసి వస్తుంది."



- వారెన్ బఫెట్



- ఆదాయార్జన శాఖలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- టెక్నాలజీ సహాయంతో పన్ను ఎగవేతలకు చెక్ పెట్టాలి
- 30 ఏళ్ల ఫలితాల ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయాలి

# హైదరాబాద్ లేని లోటు పూడ్చుకోవాలి

## 1.34 లక్షల కోట్ల ఆదాయం లక్ష్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆదాయ వనరుల సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి "హైదరాబాద్ లాంటి ఆదాయ కేంద్రం లేకపోవడం" ఒక పెద్ద లోటు అని అభిప్రాయపడ్డ సీఎం, "ఆ లోటును సాంకేతికత ఆధారంగా, వ్యూహాత్మక ప్రణాళికలతో పూడ్చాలి" అని అధికారులకు స్పష్టం చేశారు.
సమావేశంలో ముఖ్యంగా పన్ను వసూళ్లు, ఎగవేతల నివారణ, మద్యం అక్రమ రవాణా, బంగారం కొనుగోళ్ల లెక్కలపై సీఎం దృష్టి సారించారు.
"టెక్నాలజీ ఆధారంగా పన్ను ఎగవేతలకు చెక్ పెట్టాలి. డేటా మైనింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటివి వినియోగించాలి" అని సూచించారు.
1.34 లక్షల కోట్ల ఆదాయం లక్ష్యం
ఈ ఆర్థిక సంవత్సరానికి రూ. 1.34 లక్షల కోట్ల ఆదాయం లక్ష్యంగా నిర్ణయించారని తెలిపారు. 30 ఏళ్ల వసూళ్ల ట్రెండ్‌ను విశ్లేషించి, అందులో నుంచి ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ఆదేశించారు.

2 లో

# మురళీనాయక్ జీవితం స్ఫూర్తిదాయకం..



2 లో

- వీరజవాన్ మురళీ నాయక్ కుటుంబానికి పరామర్శ
- మురళీ నాయక్ త్యాగానికి దేశం రుణపడి ఉంది: వైఎస్ జగన్
- మురళీ కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ నుంచి రూ.25 లక్షల సాయం
- జవాన్లకు రూ. 50 లక్షల నష్టపరిహారం విధానానికి కూటమికి కృతజ్ఞతలు: జగన్

KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...



# ఇళ్లల్లోకి దూరి మరి చంపేస్తాం

అదంపూర్ ఎయిర్‌బేస్‌ను విజిట్ చేసిన ప్రధాని మోదీ అక్కడ జరిగిన కార్యక్రమంలో సైనికుల్ని ఉద్దేశించి ప్రసంగించారు. భారత్ మాతా కీ జై అన్నది కేవలం నినాదం కాదు అని, దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసే సైనికుల ప్రతిజ్ఞ అని పేర్కొన్నారు. మన డ్రోన్లు, మిస్సైళ్లు శత్రు దేశాన్ని తాకినప్పుడు, వాళ్లకు భారత్ మాతా కీ జై వినబడుతుందన్నారు. అణ్వాయుధ దాడి చేస్తామని బెదిరింపులకు పాల్పడిన వాళ్లను మన సైనిక బలగాలు చుట్టేశాయని, అప్పుడు మన శత్రువులకు భారత మాతా కీ జై నినాద ప్రాముఖ్యత అర్థమైందన్నారు. మీరు చూపిన తెగువ, ధైర్యసాహసాలను అభినందించేందుకు ఇక్కడకు వచ్చినట్లు ప్రధాని మోదీ తెలిపారు. మీరు చూపిన ధైర్యాన్ని భవిష్యత్తులో చరిత్రగా చెప్పుకుంటారన్నారు . మన ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్‌కు సెల్యూట్ చేస్తున్నట్లు చెప్పారు. మనం ప్రదర్శించిన సాహసం వల్లే.. ప్రపంచ దేశాలకు ఆపరేషన్ సింధూర్ సక్సెస్ వినిపించిందన్నారు.

మనది గౌతమ బుద్ధుడు, గురు గోబింద్ సింగ్ పుట్టిన పుణ్యదేశమని, మన శత్రువులు మన సైనిక బలగాలను మరిచి మనల్ని సవాల్ చేశారన్నారు. భారత్‌పై కన్ను వేస్తే నాశనం తప్పదని.. ఉగ్రవాదానికి ఊతం ఇచ్చే దేశాలు గ్రహించాయన్నారు. పాకిస్థాన్ ఆర్మీని మన త్రివిధ దళాలు చావు దెబ్బతీశాయని, శత్రు దేశానికి దాని స్థానాన్ని చూపించాయన్నారు. మన డ్రోన్లు, మిస్సైళ్లు చేసిన ఆపరేషన్‌ను చూసి.. పాకిస్థాన్‌కు చాలా కాలం నిద్ర పట్టదన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో మనం మన ఆత్మవిశ్వాసాన్ని పెంచుకున్నామన్నారు. ప్రజల్లో ఐకమత్యం పెరిగిందన్నారు. పాకిస్థాన్ లోపల ఉన్న ఉగ్రవాద కేంద్రాలను ఐఏఎఫ్ టార్గెట్ చేసిందని, చాలా వేగంగా, కచ్చితత్వంతో ఆ దాడి జరిగిందని, శత్ర దేశం ఆ దాడితో స్టన్ అయ్యిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

పాకిస్థాన్ విషయంలో మన లక్ష్మణ రేఖ క్లియర్‌గా ఉందని, ప్రతి ఉగ్రవాద దాడికి.. బలమైన రీతిలో రిప్లై ఉంటుందన్నారు. ఉగ్రవాదానికి అండగా ఉన్న గాడ్‌ఫాదర్ దేశాలను, స్పాన్సర్ దేశాలను వేరుగా చూడబోమన్నారు. ఆపరేషన్ సింధూర్‌లోని ప్రతి సందర్భం మన సైనిక బలగాల శక్తికి నిదర్శనమన్నారు. మన త్రివిధ దళాల ఆధిపత్యాన్ని చాటుతుందన్నారు. పాకిస్థాన్ మనపై దాడి చేసేందుకు తీవ్ర ప్రయత్నం చేసిందని, కానీ మన ఎయిర్‌బేస్‌లు, డిఫెన్స్ మౌళిక సదుపాయాలకు ఎటువంటి నష్టం జరగలేదని ప్రధాని తెలిపారు.

ఆర్మీ, నేవీ, వైమానిక దళం మధ్య ఉన్న కోఆర్డినేషన్‌ను ప్రధాని మోదీ విశేషంగా మెచ్చుకున్నారు. త్రివిధ దళాలు మధ్య పర్ఫెక్ట్ కోఆర్డినేషన్ ఉందన్నారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో మెషీన్ శక్తిని , మానవ సత్తాను అద్భుతమైన రీతిలో ప్రదర్శించినట్లు మోదీ తెలిపారు. గత దశాబ్ధ కాలంలో ప్రపంచంలోనే అత్యుత్తమైన ఆయుధ పరికరాలను సమకూర్చుకున్నామని, టెక్నాలజీతో పాటు వ్యూహాలను కలిపి మన సామర్థ్యాన్ని ప్రదర్శించినట్లు చెప్పారు. కేవలం ఆయుధాలతో దాడి చేయబోలేమని, డ్రోన్లు.. డేటాతో కూడా దాడులు చేయనున్నట్లు మోదీ వెల్లడించారు.

అన్ని సమయాల్లో మనం అప్రమత్తంగా ఉండాలని, కొత్త తరహా భారత్‌తో డీల్ చేస్తున్నామన్న విషయం మన శత్రువుకు తెలిసి ఉండాలన్నారు. భారత్ ఎప్పుడూ శాంతి వైపే ఉంటుందని, ఒకవేళ శత్రువు దాడి చేస్తే, అప్పుడు ప్రతిదాడికి వెనుకాడబోమన్నారు.

# కేటీఆర్‌కు పగ్గాలిస్తే సహకరిస్తా

తెలంగాణలో రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, రైతులు తమ పంట అమ్ముకోవడానికి యుద్ధం చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.

"ధాన్యం రాశులు వానకు తడుస్తున్నా, ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు జాప్యం జరుగుతోంది. రైతులకు రూ.4,000 కోట్ల బకాయి ఉంది. రైతు బంధు సాయంలో కూడా ఆలస్యం కొనసాగుతోంది," అని ఆవేదన వ్యక్తం చేశారు.

సీఎం ధాన్యంలో తరుగు తీసరాదని అసెంబ్లీలో ప్రకటించినా, క్వింటాలుకు 10 కిలోల వరకూ తరుగు వేస్తున్నారని ఆరోపించారు. మహబూబాబాద్‌లో ఓ రైతు మరణించడం, మరికొంత మంది ఎండలో కూర్చుని మరణించడాన్ని ప్రభుత్వ హత్యలుగా అభివర్ణించారు. రైతు కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

"ఒక్కవైపు రైతులు చస్తుంటే, సీఎం మాత్రం అందాల పోటీలపై సమీక్షలు చేస్తున్నారు," అంటూ తీవ్రంగా ఎద్దేవా చేశారు. "సెక్రటేరియట్ ముఖం కూడా చూడని సీఎం, కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచే పరిపాలన చేస్తూ, ప్రజల కన్నీళ్ల పట్ల మొండిగా ఉన్నారు" అని విమర్శించారు.

నా లీడర్ కేసీఆర్ – పార్టీలో నిబద్ధత స్పష్టంగా:

"నాకు ఏమైనా అభియోగాలు వస్తే, వాటిపై పోలీస్ కంప్లైంట్ ఇచ్చాను. కానీ పార్టీ పరంగా నేను క్రమశిక్షణగల కార్యకర్తను. 25 ఏళ్లుగా ఇదే పార్టీలో నిబద్ధతతో ఉన్నాను. నా లీడర్ కేసీఆర్. ఆయన గీసిన గీత దాటను. ఈ విషయాన్ని వందలసార్లు చెప్పాను, ఇప్పుడు మళ్లీ చెబుతున్నాను" అని స్పష్టం చేశారు. కేటీఆర్‌కు నాయకత్వం అప్పగిస్తే తాను సహకరిస్తానని కూడా వెల్లడించారు.

# ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా సందీప్ సుల్తానియా ..



తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి గా సీనియర్ ఐఏఎస్ అధికారి సందీప్ కుమార్ సుల్తానియా నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత నుంచి ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా కె. రామకృష్ణారావు కొనసాగుతుండగా.. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రిటైర్మెంట్ అయ్యారు.

ఆమె స్థానంలో కె. రామకృష్ణారావు సీఎస్‌గా నియమితులవడంతో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి స్థానం ఖాళీ అయ్యింది. దీనితో తాజా పరిస్థితుల నేపథ్యంలో ఆ పదవిలోకి సందీప్ కుమార్ సుల్తానియాను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ప్రభుత్వం. కాగా ఆర్థిక కార్యదర్శిగా నియమితులైన సందీప్ కుమార్ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను మర్యాద పూర్వకంగా కలిశారు..

# మే 14 ప్రతీకార దినోత్సవం..!

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు షాకింగ్ కామెంట్స్ చేశారు.. పశ్చిమ గోదావరి జిల్లాలో ఆయన మాట్లాడుతూ.. మే 14న ఉండి నియోజకవర్గంలో ప్రతీకార దినోత్సవం జరుపుతున్నట్టు ప్రకటించారు.. 2021 మే 14వ తేదీన నాపై రాజద్రోహం కేసు పెట్టి నన్ను తీసుకెళ్లి ఏం చేసారో అందరికీ తెలుసు.. అదే వాళ్ల చావుకు వచ్చిందన్నారు.. నా రచ్చబండ ద్వారా వాళ్లు ఎంత పనికిమాలిన వాళ్లో స్పష్టంగా చెప్పడం జరిగింది. వాళ్లు తీసుకున్న గోతిలో వాళ్లే పడ్డారు.. అందుకే ప్రజలు కక్షతో ఓడించారనా పేర్కొన్నారు.. మే 14 నా పుట్టినరోజు, నన్ను కొట్టిన తర్వాత ప్రజలంతా ప్రతీకారం తీర్చుకున్న రోజు.. అందుకే,మే 14న ప్రతీకార దినోత్సవాన్ని స్థానిక రాధాకృష్ణ కన్వెన్షన్ హాల్ జరుపుతున్నాం అని ప్రకటించారు.. ఇక, అందరూ ఈ ప్రతీకార దినోత్సవంలో పాల్గొనాలి అంటూ ఆహ్వానించారు ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు..

# హైదరాబాద్ లేని లోటు పూడ్చుకోవాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆదాయ వనరుల సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి "హైదరాబాద్ లాంటి ఆదాయ కేంద్రం లేకపోవడం" ఒక పెద్ద లోటు అని అభిప్రాయపడ్డ సీఎం, "ఆ లోటును సాంకేతికత ఆధారంగా, వ్యూహాత్మక ప్రణాళికలతో పూడ్చాలి" అని అధికారులకు స్పష్టం చేశారు.

సమావేశంలో ముఖ్యంగా పన్ను వసూళ్లు, ఎగవేతల నివారణ, మద్యం అక్రమ రవాణా, బంగారం కొనుగోళ్ల లెక్కలపై సీఎం దృష్టి సారించారు. "టెక్నాలజీ ఆధారంగా పన్ను ఎగవేతలకు చెక్ పెట్టాలి. డేటా మైనింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటివి వినియోగించాలి" అని సూచించారు.

1.34 లక్షల కోట్ల ఆదాయం లక్ష్యం

ఈ ఆర్థిక సంవత్సరానికి రూ. 1.34 లక్షల కోట్ల ఆదాయం లక్ష్యంగా నిర్ణయించారని తెలిపారు. 30 ఏళ్ల వసూళ్ల ట్రెండ్‌ను విశ్లేషించి, అందులో నుంచి ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ఆదేశించారు.

అంతర్జాతీయ ఎర్రచందనం విక్రయాలకు కమిటీ

రాష్ట్ర ఆదాయాన్ని పెంచే మరో మార్గంగా ఎర్రచందనం విక్రయాలను అంతర్జాతీయంగా నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు.

ఇతర రాష్ట్రాలపై చూపు

కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో రవాణాశాఖ ఆదాయాలు పెరుగుతున్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్‌లో అదే స్థాయి ఆదాయం లేకపోవడాన్ని సీఎం ప్రశ్నించారు. "మద్యం అక్రమ రవాణా, బంగారం కొనుగోళ్లపై పన్నుల సమగ్ర వ్యూహం అవసరం," అన్నారు.

"స్మార్ట్ ప్లానింగ్‌తో నూతన నగరాలు"

"హైదరాబాద్ లేని లోటు మళ్లీ రాకూడదు. ఏపీకి సొంతగా ఆదాయ కేంద్రంగా నిలిచే నగరాలు అవసరం," అని పేర్కొన్నారు. అభివృద్ధి చెందే నగరాల చుట్టూ స్మార్ట్ ప్లానింగ్ చేయాలని సూచించారు.

# మురళీ నాయక్ జీవితం స్ఫూర్తిదాయకం..

జమ్మూ కశ్మీర్‌లో పాకిస్తాన్ దాడిలో 'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా వీరమరణం పొందిన జవాన్ మురళీ నాయక్ కుటుంబాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ పరామర్శించారు. మంగళవారం ఉదయం బెంగళూరులోని నివాసం నుంచి బయలుదేరిన జగన్, మురళీ స్వగ్రామమైన కల్లితండాలో తల్లిదండ్రులు శ్రీరాంనాయక్, జ్యోతిబాయిని పరామర్శించి సానుభూతి తెలిపారు.

ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, "మురళీ నాయక్ జీవితం ప్రతి యువకుడికి స్ఫూర్తిదాయకం. ఆయన త్యాగానికి దేశం రుణపడి ఉంది" అని అన్నారు. జవాన్లకు సంఘీభావంగా తన ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలను ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కొనసాగిస్తోందన్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

వైఎస్సార్ కాంగ్రెస్ తరపున రూ.25 లక్షల సాయం

వీరజవాన్ కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున రూ.25 లక్షల ఆర్థిక సాయం అందించనున్నట్టు జగన్ తెలిపారు. జవాను చనిపోతే రూ.50 లక్షల రూపాయలు ఇచ్చే సంప్రదాయం మా ప్రభుత్వం ప్రారంభించింది అది ఇప్పటికీ కొనసాగుతున్నందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రంలో నారావారి నరకాసుర పాలన నడుస్తుంది..



ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం పాలన, సీఎం చంద్రబాబు కుటుంబంపై సంచలన వ్యాఖ్యలు చేశారు మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత ఆర్కే రోజా.. రాష్ట్రంలో నారావారి నరకాసుర పాలన నడుస్తుందని వ్యాఖ్యానించిన ఆమె.. వైసీపీ మహిళా కార్యకర్తలు నారావారి నరకాసుర వధ చేసేందుకు నడుం బిగించాలి అంటూ పిలుపునిచ్చారు%®"% చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక అరాచకాలు, అఘాయిత్యాలు, అక్రమ కేసులు, అవమానాలు, అత్యాచారాలు, వేధింపులు.. ఇవే సూపర్ సిక్స్‌లు అంటూ ఎద్దేశా చేశారు.. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఏమేమి హామీలు ఇచ్చారు.. ఏమేమి నెరవేర్చారో అందరికీ తెలుసన్నారు.. ప్రతీ కుటుంబం గత ప్రభుత్వ హయాంలో లబ్ది పొందారు.. కూటమి ప్రభుత్వం ఆ పార్టీ మహిళలను కూడా మోసం చేసిందని మండిపడ్డారు.. ఉగ్రవాదులకు మనకు మధ్య జరిగిన యుద్ధంలో ముందుండి నడిపిందే మహిళలు అని ప్రశంసించారు రోజా.. అయితే, సోషల్ మీడియాలో మహిళలను ఎలా టార్గెట్ చేయాలో టీడీపీ వాళ్లు నేర్పిస్తూ ఆర్గనైజ్డ్ క్రైమ్ చేస్తున్నారని ఫైర్ అయ్యారు.. కానీ, అధికారంలో ఉన్నా.. లేకున్నా జగనన్న ఎప్పుడూ మహిళలకు అండగా ఉంటారని వ్యాఖ్యానించారు మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత ఆర్కే రోజా.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కావాలి..

ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో నిర్వహించిన కీలక సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని పీడిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కావాలి అని పిలుపునిచ్చారు. హామీలు అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ప్రజలకు వివరించండి అన్నారు. వాగు దాటే దాక ఓడ మల్లన్న.. వాగు దాటినంక బోడి మల్లన్న అన్నట్టు రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన ఉందన్నారు. వరంగల్ సభతో కాంగ్రెస్ అంతానికి ఆరంభం మొదలైంది.. కాంగ్రెస్ అరాచకాలను ఒక్క బీఆర్ఎస్ పార్టీ మాత్రమే ఎదుదుర్కొంటందని కేటీఆర్ తెలిపారు.

అయితే, రైతుల ఆత్మహత్యలు, వారి సమస్యల పరిష్కారంపై రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ విస్తృతంగా పోరాటాలు చేసేందుకు సిద్ధమవుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. మోసానికి మారుపేరైన కాంగ్రెస్ నైజాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలును ఎలా విస్మరించిందో ప్రజలకు వివరిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో నెలకున్న సమస్యలను ప్రజలకు తెలిసేలా బీఆర్ఎస్ ముందుకు సాగుతుందని కేటీఆర్ వెల్లడించారు.

# సంప్రదాయాలను దెబ్బతీస్తే సహించేది లేదు.. మంత్రి సీతక్క

కుల సంప్రదాయాలను దెబ్బతీస్తే సహించేది లేదని జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ, పంచాయత్ రాజ్ మంత్రి సీతక్క అన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఆదివాసీల మూడు రోజుల శిక్షణ ముగింపు మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్ లో మంగళవారం నిర్వహించగా, ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ%®"% అనాదిగా ఆదివాసులు కుల, సంప్రదాయ కట్టుబాట్లకు కట్టుబడి ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదివాసుల హక్కుల కోసం పోరాడుతుందని, కాంగ్రెస్ తోనే అన్ని సాధ్యమైతాయని ఆమె చెప్పారు. అనాదిగా ఆదివాసీలు అడవుల్లో ఉంటూ ఆచార కట్టుబాట్లతో మెలుగుతున్నారని ఆమె తెలిపారు.

బీజేపీ ప్రభుత్వం ఆదివాసీల హక్కులను కాలరాస్తుందని, ఆర్ఎస్ఎస్ మను ధర్మాన్ని నమ్ముతుందని, ఆదివాసీలు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని నమ్ముతారని ఆమె చెప్పారు. ఆదివాసీలను విద్యా, రాజకీయపరంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకువస్తూ చైతన్య పరుస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఎస్సీ, ఎస్టీ జాతీయ కన్వీనర్ కొప్పు రాజు, ట్రై కార్ రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర జీసీసీ చైర్మన్ కోట్నాక తిరుపతి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఏఐసీసీ జాతీయ కన్వీనర్ రాహుల్ బాల్, ప్రోగ్రాం ఇన్చార్జి రానాప్రతాప్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముజఫర్, మాణిక్యం, పార్టీ సీనియర్ నేతలు జి.మోహన్ రెడ్డి, సయ్యద్ ఇసాక్, ఎం.రాజశేఖర్, ఎస్పీరెడ్డి, అజ్మీర నందునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే అద్వితీయమైన పథకం- రాజీవ్ యువ వికాసం: డిప్యూటీ సీఎం భట్టి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం, టేకులపల్లి మండలాల్లో పర్యటించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దేశంలో ఎక్కడా లేని విధంగా రాజీవ్ యువ వికాసం పథకం తెచ్చాం" అని చెప్పారు.

"ఈ పథకం యువతకు స్వయం ఉపాధికి నాంది. వారి స్వాప్నిక యాత్రకు మొదటి అడుగు. టీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులకు ఎలాంటి భృతి లేకుండా కాలం గడిచింది," అని మండిపడ్డారు.

భట్టి విక్రమార్క వివరించిందాకా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 5 నెలల్లోనే 52 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ పూర్తయిందని, మిగిలిన ఉద్యోగాల కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని తెలిపారు.

"జూన్ 2వ తేదీ నాటికి శాంక్షన్ లెట్లు పంపిణీ"

రాజీవ్ యువ వికాసం పథకాన్ని గ్రామ, మండల స్థాయిలో ప్రవేశపెట్టే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభించామని, జూన్ 2వ తేదీ నాటికి లబ్ధిదారులకు శాంక్షన్ లెటర్లు అందజేస్తామన్నారు.

ఈ పథకాన్ని సోషల్ మీడియాలో తప్పుగా ప్రచారం చేయడం బాధాకరమని, సివిల్ స్కోర్‌కు ఈ పథకానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

యువతకు నిజమైన భరోసా

"ఈ పథకం యువత తలెత్తుకుని నిలబడేందుకు ఓ దిక్సూచి. ఆత్మవిశ్వాసంతో బతకేందుకు ఆర్థిక వనరులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది," అని భట్టి విక్రమార్క చెప్పారు.

# అప్పటి వరకు నీళ్లు లేవు



పాకిస్తాన్ సీమాంతర ఉగ్రవాదానికి మద్దతు ఉపసంహరించుకునే వరకు భారతదేశం "సింధు జలాల ఒప్పందం" నిలుపుదలలో ఉంచుతుందని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మంగళవారం చెప్పారు. ఆపరేషన్ సిందూర్, భారత్–పాక్ కాల్పుల విరమణకు అంగీకరించిన కొన్ని రోజుల తర్వాత విదేశాంగ శాఖ నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి. " ఒప్పందం ముందుమాటలో పేర్కొన్న విధంగా సద్భావన, స్నేహ స్ఫూర్తితో సింధు జలాలా ఒప్పందం కుదిరింది. అయితే, పాకిస్తాన్ దశాబ్దాలుగా సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం ద్వారా ఈ సూత్రాలను పాటించలేదు" అని జైస్వాల్ అన్నారు.

"ఏప్రిల్ 23 నాటి భద్రతా కేబినెట్ కమిటీ నిర్ణయం ప్రకారం, పాకిస్తాన్ సరిహద్దు ఉగ్రవాదానికి విశ్వసనీయంగా, తిరిగి మార్చలేని విధంగా మద్దతును విరమించుకునే వరకు భారతదేశం ఒప్పందాన్ని నిలుపుదల చేస్తుంది. వాతావరణ మార్పు, జనాభా మార్పులు మరియు సాంకేతిక మార్పులు భూమిపై కొత్త వాస్తవాలను సృష్టించాయని కూడా గమనించండి" అని పాకిస్తాన్‌కి విదేశాంగ శాఖ తెలిపింది.

ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రవాద దాడిలో 26 మంది చనిపోయారు. పాకిస్తాన్‌కి చెందిన లష్కరే తోయిబా ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడ్డారు. దీంతో, 1960లో పాకిస్తాన్‌తో కుదిరిన సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపేసింది. ప్రధాని మోడీ, ఈ ఒప్పందాన్ని ఉద్దేశిస్తూ ఆపరేషన్ సిందూర్ స్పీచ్‌లో క్లియర్ మెసేజ్ ఇచ్చారు. "రక్తం నీరు కలిసి ప్రవహించలేవు. ఉగ్రవాదం చర్చలు ఒకేసారి జరగవు, ఉగ్రవాదం వాణిజ్యం కూడా జరగవు" అని అన్నారు.

# ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పొడిగింపు

లేఅవుట్ రెగ్యులరైజేషన్ సీమ్ ఫీజుపై వర్తిస్తున్న 25% రాయితీ గడువును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి పొడిగించింది. గతంలో మే 3తో ముగిసిన గడువును తాజాగా మే 31 వరకు కొనసాగిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీచేసింది.




ఈ ఏడాది ఫిబ్రవరిలో వన్ టైమ్ సెటిల్మెంట్ పథకాన్ని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం, మొదట ఎల్ఆర్ఎస్ రాయితీకి మార్చి 31 వరకు గడువు ఇచ్చింది. ఆపై ఏప్రిల్ 30, తదుపరి మే 3 వరకు దాన్ని రెండు సార్లు పొడిగించింది. తాజా పొడిగింపు, పథకానికి సాంకేతిక సమస్యలు మరియు ప్రజల నుంచి తక్కువ స్పందన రావడంతో తీసుకున్న నిర్ణయంగా తెలుస్తోంది.

2020లో ప్రారంభమైన ఈ పథకం కింద ఇప్పటివరకు 25.67 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఫీజు చెల్లించిన వారిలో కేవలం 40 శాతం మందికే అధికారులు ప్రొసీడింగ్స్ జారీ చేశారు. ఏప్రిల్ 30 నాటికి మొత్తం 5.19 లక్షల మంది మాత్రమే పూర్తిగా చెల్లింపులు చేశారు.ఈ పథకం ద్వారా సుమారు రూ.20,000 కోట్ల ఆదాయం లభిస్తుందని అంచనా వేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటివరకు రూ.1,863 కోట్లు మాత్రమే సమీకరించగలిగింది. ఈ నేపథ్యంలో మరింత దరఖాస్తుదారులకు అవకాశం కల్పించేందుకు గడువును జూన్ వరకూ పొడిగించే యోచనలో ఉన్నట్లు సమాచారం.

# దళిత రత్న అవార్డు గ్రహీత భద్రాద్రి కొత్తగూడెం టి. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు శ్రీకాంత్ మాదిగ



భద్రాద్రి కొత్తగూడెం ,13 మే (క్రాంతి న్యూస్ ): డా. బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు సందర్భంగా 2025 దళిత రత్న అవార్డు ఎంపిక చేయడం జరిగింది ఇందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టి. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు శ్రీకాంత్ మాదిగ దళితులని ఏకం చేయడంలో దళితుల ఏం సమస్య ఉన్న ముందుకు వచ్చి జన సమీకరణ చేసి తన వంతు కృషి చేయడం జరుగుతుంది అందుకు గుర్తించి దళిత రత్న అవార్డు ఇవ్వడం జరిగింది రాబోయే కాలంలో ఇలాంటి ఉద్యమాలు మరెన్నో చేయాలని దళిత జాతి కేవలం విద్యతోనే మన మన లక్ష్యాన్ని జయించగలమని తెలియజేయడం జరిగింది. ఇటుక రాజు మాదిగ వర్కింగ్ చైర్మన్. ఉత్సవాల కమిటీ చేతుల మీద దళిత రత్న అవార్డు తీసుకోవడం జరిగింది దళిత నాయకులు ప్రముఖులు తదితరులు ఆనందం వ్యక్తం చేశారు.

# కొత్తగూడెం ఏరియాలో విధులకు గైరహాజరవుతున్న కార్మికులకు కౌన్సిలింగ్




భద్రాద్రి కొత్తగూడెం ,13 మే (క్రాంతి న్యూస్ ): కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ నందు గల ఆర్.సి.ఓ.ఎ క్లబ్ నందు బుధవారం ఉదయం 09.30 గంటలకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆదేశానుసారం 2025 సంవత్సరంలో జనవరి నుండి ఏప్రిల్ వరకు 60 మాస్టర్లు, అంతకన్నా తక్కువ మాస్టర్లు చేసిన ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులతో గైరు హాజరుకు కారణములైన తగు పత్రాలతో ఈ కౌన్సిలింగ్ కు హాజరుకావాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది.

# అప్పటి వరకు తెలంగాణ పిల్లలకు ఏపీలో స్థానికత్వం కల్పించాలి: పొన్నం ప్రభాకర్



హైదరాబాద్,13 మే (క్రాంతి న్యూస్ ):రాష్ట్రంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసే వరకు ఏపీలో తెలంగాణ పిల్లలకు స్థానికత్వం కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కేంద్రం, ఏపీ సర్కార్ నిర్ణయంతో సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష రాసిన 20వేల మంది విద్యార్థులు నైరాశ్యంలో ఉన్నట్లు తెలిపారు. దేశంలో దాదాపు అన్ని రాష్ట్రాల్లో సైనిక్ స్కూళ్లు ఉన్నాయని, తెలంగాణలో తొందరగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయంలో కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ గా నియమితులైన సుల్తానియాకు శుభాకాంక్షలు తెలియజేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం,13 మే (క్రాంతి న్యూస్ ): ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీగా నియమితులైన సుల్తానియాకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన.రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... " సుల్తానియా పాలనాపరమైన అనుభవం, పరిపక్వత మరియు ప్రజాసేవ పట్ల నిబద్ధతతో విశిష్టమైన పేరు సంపాదించుకున్నారు. ప్రభుత్వ యంత్రాంగంలో వివిధ పదవుల్లో బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజల నమ్మకాన్ని పొందిన ఈ నిజాయితీ పరుడు, ఫైనాన్స్ శాఖ వంటి కీలక విభాగానికి మార్గనిర్దేశకుడిగా నియమితులవడం రాష్ట్ర అభివృద్ధికి గొప్ప శుభపరిణామం." అని అన్నారు.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరింత బలపడేలా, పారదర్శకత మరియు సమర్థతకు ప్రాధాన్యతనిస్తూ ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి సుల్తానియా తన సత్తా చాటుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన తీసుకొచ్చే విధానాలు మరియు నిర్ణయాలు, వనరుల సమర్థ వినియోగం ద్వారా రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుస్తాయని ఎం.ఎస్. రాజ్ ఠాగూర్ పేర్కొన్నారు. రామగుండం నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చేలా, అభివృద్ధి ప్రణాళికల్లో పాల్గొనేటటువంటి ఆర్థిక సహాయాల సమీకరణకు సుల్తానియా మార్గదర్శకత ఉపయుక్తంగా నిలుస్తుందని అన్నారు. ఆయన అనుభవం, విజ్ఞానం ప్రజలకు ప్రయోజనకరంగా నిలుస్తుందన్న నమ్మకం వ్యక్తం చేశారు."మానవీయత, సమర్థత, నియమ నిబద్ధత కలిగిన నాయకత్వానికి ప్రతీక అయిన సుల్తానియా సేవలు మా రాష్ట్రానికి వరంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను" అని రాజ్ ఠాగూర్ పేర్కొన్నారు.. సుల్తానియా కు కొత్త బాధ్యతలలో విజయాల వృద్ధిని కోరుతూ, ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఆయన పాత్ర మరింత గణనీయంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీలో యువతకు పెద్దపీట

**గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



నెక్కొండ ,13 మే (క్రాంతి న్యూస్ ):నెక్కొండ మండల బీజేపీ అధ్యక్షులు నాయిని అనూష అశోక్ అధ్యక్షతన టికే తాండ గ్రామపంచాయతీకి చెందిన తేజావత్ వంశీ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో నెక్కొండమండల ఉపాధ్యక్షులు దామచర్ల రామారావు ప్రధాన కార్యదర్శి రాంపల్లి రాజగోపాల్ గారు పాల్గొనడం జరిగింది

ఈ సందర్బంగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటానని..మరియు రాబోయే స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో యువతకు ప్రాధాన్యత కల్పించి మెజారిటీ స్థానాలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించి నర్సంపేట గడ్డ మీద భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామని తెలియజేశారు..

# అంతర్జాతీయ మొక్కల దినోత్సవం సందర్భంగా మదీనా షంషీర్ చే మొక్కలు నాటించిన వన ప్రేమికుడు సమ్మయ్య



నెక్కొండ,13 మే (క్రాంతి న్యూస్ ): వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణం బస్టాండ్ రోడ్ మదీనా లేడీస్ ఎంపోరియం షాపు వెనకాల అంతర్జాతీయ మొక్కల దినోత్సవం పురస్కరించుకొని మదీనా షాప్ యజమాని షంషీర్ వారి కోరిక మేరకు వారిచే మర్రి రావి వేప మొక్కలను నాటించడం జరిగింది.

ఈ సందర్భంగా షంషీర్ మాట్లాడుతూ మా షాపులో కూలర్ ఫ్యాన్లు ఉన్నవి కానీ ఫలితం లేదు. వేడిగాలికి తట్టుకోలేక ఇబ్బంది పడుచున్నాం. వన ప్రేమికుడు సమ్మయ్య పిలుపుమేరకు మొక్కలు నాతో నాటించడం తను వెంటనే వాటిని సంరక్షణ చేయడం నీళ్లు పోయడం చెట్లను పెంచడం వీరి సేవలు మహా అద్భుతం మనీ సమ్మయ్యను కొనియాడి అభినందించారు. ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ కాలుష్యం నివారించడానికి పర్యావరణం పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి చెట్లను పెంచాలన్నారు. వాటిని మనం కాపాడితే అవి మనల్ని రక్షిస్తాయన్నారు. నేను నాటించిన ఈ మొక్కలు వట వృక్షాలు కావాలని కార్బన్ డయాక్సైడ్ ను ఆకర్షించుకొని ప్రజలకు పక్షులకు మంచి వాతావరణం ఆక్సిజన్ అందించాలని భగవంతుని వేడుకొని ప్రజలందరికీ అంతర్జాతీయ మొక్కలు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ హమీద్ ధరావత్ బద్రు నాయక్ పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పొడిగింపు

**ప్రజల స్పందన లేనందున ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు మళ్లీ పొడిగింపు**

**రూ.20,000 కోట్ల లక్ష్యం.. ఇప్పటివరకు వసూలు**

**రూ.1,863 కోట్లు మాత్రమే**

**ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు మే 31 వరకు అవకాశం**




లేఅవుట్ రెగ్యులరైజేషన్ సీమ్ ఫీజుపై వర్తిస్తున్న 25% రాయితీ గడువును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి పొడిగించింది. గతంలో మే 3తో ముగిసిన గడువును తాజాగా మే 31 వరకు కొనసాగిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీచేసింది.

ఈ ఏడాది ఫిబ్రవరిలో వన్ టైమ్ సెటిల్మెంట్ పథకాన్ని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం, మొదట ఎల్ఆర్ఎస్ రాయితీకి మార్చి 31 వరకు గడువు ఇచ్చింది. ఆపై ఏప్రిల్ 30, తదుపరి మే 3 వరకు దాన్ని రెండు సార్లు పొడిగించింది. తాజా పొడిగింపు, పథకానికి సాంకేతిక సమస్యలు మరియు ప్రజల నుంచి తక్కువ స్పందన రావడంతో తీసుకున్న నిర్ణయంగా తెలుస్తోంది.

2020లో ప్రారంభమైన ఈ పథకం కింద ఇప్పటివరకు 25.67 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఫీజు చెల్లించిన వారిలో కేవలం 40 శాతం మందికే అధికారులు ప్రొసీడింగ్స్ జారీ చేశారు. ఏప్రిల్ 30 నాటికి మొత్తం 5.19 లక్షల మంది మాత్రమే పూర్తిగా చెల్లింపులు చేశారు.

ఈ పథకం ద్వారా సుమారు రూ.20,000 కోట్ల ఆదాయం లభిస్తుందని అంచనా వేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటివరకు రూ.1,863 కోట్లు మాత్రమే సమీకరించగలిగింది. ఈ నేపథ్యంలో మరింత దరఖాస్తుదారులకు అవకాశం కల్పించేందుకు గడువును జూన్ వరకూ పొడిగించే యోచనలో ఉన్నట్లు సమాచారం.

# ఇందిరమ్మ కాలనీలో పర్యటించిన శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి



నర్సంపేట,13 మే (క్రాంతి న్యూస్ ):నర్సంపేట పట్టణంలోని 4వ వార్డు సర్వాపురం ఇందిరమ్మ కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సీసీ రోడ్డు,డ్రైనేజీ నిర్మాణం ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు విషయాలు ప్రజలని అడిగి తెలుసుకుని ఆ ప్రాంత ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే మాధవరెడ్డి వర్షాకాలంలోపు రోడ్ల నిర్మాణం చేయిస్తామని హామీ ఇచ్చి చేతి పంపు బోరింగును తక్షణమే రిపేర్ చేయించాలని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఏ ఈ,రాజేష్ కుమార్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ కాలనీ ప్రజలు పాల్గొన్నారు

## సంజాయిషీపై సంతృప్తి చెందకపోతే.. సురేష్ బాబుపై అనర్హత వేటు?



ఏపీ ,13 మే (క్రాంతి న్యూస్ ): కుటుంబ సభ్యులకు కాంట్రాక్ట్ పనులు అప్పగించి మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించాడని కడప మేయర్ సురేష్ బాబుపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. మేయర్ కుటుంబ సభ్యులకు చెందిన వర్ధిని కన్స్ట్రక్షన్స్ కంపెనీకి కాంట్రాక్టు పనులు అప్పగించిన అంశంపై కడప ఎమ్మెల్యే మాధవి ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ప్రజా ప్రతినిధిగా మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించారని ఆమె ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించిన అంశంలో నీపై ఎందుకు అనర్హత వేటు వేయకూడదో సమాధానం చెప్పాలంటూ మార్చి 28న కడప మేయర్ సురేష్ బాబుకు ప్రభుత్వం షోకాజ్ నోటీస్ జారీ చేసింది. అయితే మేయర్ ఆ నోటీస్ పై హైకోర్టును ఆశ్రయించారు. రెండుసార్లు గడువు పెంచిన కోర్ట్ మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎదుట హాజరై సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు నేడు మేయర్ సురేష్ బాబు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎదుట సాయంత్రం మూడు గంటలకు హాజరుకానున్నారు. సురేష్ బాబు సంజాయిషీపై ప్రభుత్వం సంతృప్తి చెందకపోతే.. ఆయనపై అనర్హత వేసే అవకాశం ఉంది.

## వల్లభనేని వంశీకి భారీ ఊరట



ఏపీ ,13 మే (క్రాంతి న్యూస్ ): విజయవాడ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానంలో గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత వల్లభనేని వంశీ మోహన్‌కు భారీ ఊరట దక్కింది.. సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపుల కేసులో వల్లభనేని వంశీకి బెయిల్ మంజూరు చేసింది కోర్టు.. ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో ఇప్పటికే రెండు సార్లు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు వంశీ.. రెండు సార్లు కూడా బెయిల్ తిరస్కరించింది కోర్టు.. దీంతో.. మూడోసారి బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు వంశీ.. ఆ పిటిషన్‌పై ఇటీవల ఇరు వర్గాల తరపు న్యాయవాదులు వాదనలు విన్న కోర్టు.. ఈ రోజు వల్లభనేని వంశీ మోహన్‌కు బెయిల్ మంజూరు చేసింది.. ఈ కేసులో వల్లభనేని వంశీ తో పాటు మరో నలుగురు నిందితులకు కూడా బెయిల్ ఇచ్చింది విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం..

అయితే, వల్లభనేని వంశీ మొదట సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో అరెస్ట్ అయినా.. ఆ తర్వాత ఆయనపై వరుసగా మరిన్ని కేసులు నమోదు అయ్యాయి.. వంశీపై మొత్తం ఆరు కేసులు పెట్టారు.. ఆ ఆరు కేసుల్లో ఐదు కేసుల్లో బెయిల్, ముందస్తు బెయిల్ పొందారు వల్లభనేని వంశీ మోహన్.. కానీ, గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఇంకా వంశీకి బెయిల్ రాలేదు.. ఈ కేసులో ప్రస్తుతం రిమాండ్ లో ఉన్నారు వంశీ.. దీంతో, ఇప్పుడు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో బెయిల్ వచ్చినా.. ఆయన జైలులో ఉండాల్సిన పరిస్థితి ఉంది.. కాగా, సత్య వర్ధన్ కిడ్నాప్ కేసులో ఫిబ్రవరి 13వ తేదీన హైదరాబాద్‌లో వల్లభనేని వంశీ మోహన్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం విదితమే..



## ‘మన మిత్ర’ ద్వారా అందుబాటులోకి 400 రకాల సేవలు..

### మంత్రి లోకేష్ వెల్లడి

ఏపీ ,13 మే (క్రాంతి న్యూస్ ): ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా దూసుకెళ్తుంది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ను పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో రూ.91,839 కోట్ల పెట్టుబడితో, 1,41,407 ఉద్యోగాలను కల్పించేందుకు సుమారు 91 దిగ్గజ సంస్థలు సిద్ధంగా ఉన్నాయని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. మంగళవారం మంత్రి నారా లోకేష్ ఉండవల్లి లోని తన నివాసంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రానికి వచ్చేందుకు ఆసక్తి చూపుతున్న ప్రతి పెద్ద కంపెనీకి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని మంత్రి తేల్చి చెప్పారు. దీంతో వేగవంతంగా కార్యాకలాపాలు పూర్తవుతాయని తెలిపారు. ఈ మేరకు యంత్రాంగానికి మంత్రి దిశానిర్దేశం చేశారు. రాబోయే ఐదేళ్లలో నిరుద్యోగ యువతకు ఐటీ, ఎలక్ట్రానిక్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఈ క్రమంలో పౌరసేవలను మరింత సులభతరం చేసేందుకు ‘మన మిత్ర’ యాప్‌లో అందుబాటులో ఉన్న 317 సేవలను నెలాఖరు నాటికి 400కు పెంచాలని మంత్రి లోకేష్ ఆదేశించారు.

# మద్యం స్కాంలో కీలక నిందితుడు అరెస్టు..

ఏపీ ,13 మే (క్రాంతి న్యూస్ ): ఏపీ మద్యం కుంభకోణం కేసు లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో కీలక నిందితుడు గోవిందప్ప బాలాజీ ను సిట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కర్ణాటక లోని మైసూరు లో అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. మైసూరు కోర్టులో ట్రాన్సిట్ వారెంట్ దాఖలు చేసేందుకు సిట్ బృందాలు ప్రయత్నం చేస్తున్నాయి. గోవిందప్ప బాలాజీ భారతి సిమెంట్స్ డైరెక్టర్. కాగా సుప్రీమ్ కోర్టులో మంగళవారం గోవిందప్ప బాలాజీ ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ జరగనుంది.

మూడు రోజుల క్రితమే నోటీసులు..

ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితులుగా ఉన్న కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయరెడ్డి, బాలాజీ గోవిందప్పలకు మూడు రోజుల క్రితం విచారణకు హాజరు కావాలని సిట్ అధికారులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. విజయవాడ సిట్ కార్యాలయానికి వచ్చి విచారణకు సహకరించాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. అయితే నిందితులు ఇంత వరకు సిట్ కార్యాలయానికి చేరుకోలేదు. ఇప్పటికే వారి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. సుప్రీంకోర్టు సైతం అరెస్టు నుంచి వీరికి మధ్యంతర బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది.

ఈ ముగ్గురు కీలక నిందితులు..

ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఏ 31గా ధనుంజయ రెడ్డి, ఏ 32 కృష్ణ మోహన్ రెడ్డి, ఏ 33 గోవిందప్ప బాలాజీలను సిట్ అధికారులు చేర్చారు. ఇటీవల అరెస్ట్ అయిన కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, చాణక్య రిమాండ్ రిపోర్ట్‌లో కూడా ఈ ముగ్గురు పేర్లను సిట్ అధికారులు ప్రస్తావించారు. ఈ ముగ్గురి ఆదేశాల మేరకు అప్పట్లో డబ్బులు వసూలు చేశామని, ఈ డబ్బులు వాళ్ల వద్దకు చేరాయని విచారణలో నిందితులు పేర్కొన్నారు. ఈ రిమాండ్ రిపోర్టు ఆధారంగానే వాళ్ల పేర్లు చేర్చినట్లు మెమోలో సెట్ అధికారులు పేర్కొన్నారు.

జగన్‌కు అత్యంత సన్నిహితులు..



కాగా వైఎస్ జగన్‌కు బాలాజీ గోవిందప్ప, ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి అత్యంత సన్నిహితులు. మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీల నుంచి ముడుపులు వసూలు చేయడం, ఆ సొమ్మును డొల్ల కంపెనీలకు మళ్లించడంలో కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్పలతో పాటు ధనుంజయరెడ్డి పాత్ర కీలకం. ముడుపులుగా ఎంత మొత్తం చెల్లించాలనేదానిపై ఈ ముగ్గురూ తరచూ హైదరాబాద్, తాడేపల్లిలో మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీల యజమానులతో సమావేశమయ్యేవారని సిట్ అధికారులు ఇప్పటికే నిర్ధారించారు.

## సైన్యానికి దైవబలం మెండుగా ఉండాలి.



ఏపీ ,13 మే (క్రాంతి న్యూస్ ):జనసేన తలు పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ‘ఆపరేషన్ సిందూర్’ తో పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పిన మన దేశ సైన్యానికి, నాయకత్వానికి దైవబలం మెండుగా ఉండాలని కోరుతూ షష్ట షణ్ముఖ క్షేత్రాలు, ఇతర ఆలయాల్లో పూజలు చేయాలని ఆ పార్టీ నిర్ణయించిన సంగతి తెలిసిందే.

దీనిలో భాగంగా మంగళవారం విజయవాడ ఇంద్రకీలాద్రిపై శ్రీకనకదుర్గమ్మకు మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ హరిప్రసాద్ ప్రత్యేక పూజలు చేశారు. కర్ణాటకలోని ఘాటీ సుబ్రహ్మణ్య క్షేత్రంలో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో నేతలు అర్చన, అభిషేకాలు, కల్యాణోత్సవం నిర్వహించారు. దేశ సైన్యానికి దైవబలం మెండుగా ఉండాలని ప్రార్థించారు.

## శ్రీవారి బ్రేక్ దర్శనాలపై టీటీడీ కీలక నిర్ణయం



ఏపీ ,13 మే (క్రాంతి న్యూస్ ):తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారిని నిత్యం వేలాది మంది భక్తులు దర్శించుకుంటారు. ఈ క్రమంలో ప్రపంచ నలుమూలల నుంచి భక్తులు తిరుమల కొండకు చేరుకుని శ్రీవారికి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ తరుణంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో కొన్ని సార్లు భక్తుల రద్దీ అధికంగా, మరికొన్ని సార్లు స్వల్పంగా ఉంటుంది. వేసవి సెలవుల నేపథ్యంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సిఫార్సు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం తిరుమలలో భక్తుల రద్దీ తగ్గిన నేపథ్యంలో టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. తెలుగు రాష్ట్రాల ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలపై బ్రేక్ దర్శనాలు ఉంటాయని ఏపీ దేవాదయశాఖ మంత్రి ఆనం రామనారయణ రెడ్డి వెల్లడించారు.

ఈ క్రమంలో శ్రీవారి బ్రేక్ దర్శనాల కోసం భక్తులు ఇచ్చే సిఫార్సు లేఖలను తిరిగి స్వీకరించేందుకు టీటీడీ సిద్ధమైంది. ఈ క్రమంలో మే 15 నుంచి సిఫార్సు లేఖలపై బ్రేక్ దర్శనాలు కేటాయింపు ప్రారంభం కానునట్లు దేవాదయశాఖ మంత్రి ఆనం రామనారయణ రెడ్డి తెలిపారు. ఏపీ , తెలంగాణ ఎంపీ, ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీ ల సిఫార్సు లేఖల పై బ్రేక్ దర్శనాలు కేటాయిస్తారని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం టీటీడీ అధికారికంగా ప్రకటన విడుదల చేశారు.

# కేశినేని నాని ఆర్థిక నేరాలకు పాల్పడ్డారు..

ఏపీ ,13 మే (క్రాంతి న్యూస్ ): మాజీ ఎంపీ కేశినేని నాని అక్రమాలపై సీబీఐ డైరెక్టర్‌కు లేఖ రాస్తున్నామని తెలుగుదేశం తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ తెలిపారు. కేశినేని నాని అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని సీబీఐ అధికారులను కోరుతామని అన్నారు. ఉద్దేశ పూర్వకంగా కేశినేని నాని బ్యాంకు రుణం ఎగ్గొట్టాడని ఆరోపించారు. గత పదేళ్లు ఎంపీ పదవిని అడ్డం పెట్టుకుని ఆర్థిక నేరానికి కేశినేని నాని పాల్పడ్డారని విమర్శలు చేశారు. ప్రజా జీవితంలో ఉన్నా నేతలు మాట్లాడే మాటలను, వ్యక్తిగత వ్యాపార విషయాలను ప్రజలు గమనిస్తారని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ చెప్పారు.

కేశినేని నాని కేశినేని శివనాథ్‌ను విమర్శిస్తే చూస్తు ఊరుకోమని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ హెచ్చరించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో మెడికల్ క్యాంపులు, జాబ్ మేళాలు, అన్నా కాంటీన్‌లు, చాలా సేవా కార్యక్రమాలను కేశినేని శివనాథ్ చేశారని గుర్తుచేశారు. ఇలాంటి మంచి వ్యక్తిపై విమర్శలు చేస్తూ లిక్కర్ స్కాంను కేశినేని నాని డైవర్ట్ చేస్తున్నారని విమర్శించారు. ఒక కంపెనీ పెట్టి రుణం తీసుకుని బ్యాంకుని కేశినేని నాని మోసం చేశారని ఆరోపించారు. మళ్లీ ఆ కంపెనీ పేరు మార్చి తన దగ్గర పని చేసే ఇద్దరినీ డైరెక్టర్లుగా కేశినేని నాని



పెట్టారని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ ఆరోపణలు చేశారు.

ఆదాయాన్ని డైవర్ట్ చేసి ఆంధ్ర క్యాంటీన్ ప్రైవేట్ లిమిటెడ్ అని కూతుర్ల పేరుతో పెట్టి అక్కడ మోసం చేశారని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ విమర్శించారు. ఏదొక సంస్థను అడ్డం పెట్టుకుని ఆర్థిక నేరాలకు కేశినేని నాని పాల్పడ్డారని ఆరోపించారు. గత పదేళ్లు రాజకీయ పదవిని అడ్డం పెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని విమర్శించారు. బ్యాంక్ పేరు, బ్యాంక్ వివరాలు, షెల్ కంపెనీల వివరాలు అన్ని చూపిస్తున్నాం కాబట్టి పూర్తి స్థాయి విచారణ జరపాలని సీబీఐ అధికారులను కోరారు. రెండుసార్లు టికెట్ ఇచ్చినా కేశినేని నాని టీడీపీకి వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. రాజకీయాల్లో లేను అంటూనే ఒక రాజకీయ ఏజెండాతో లిక్కర్ స్కాం విషయాన్నీ పక్క దారి పట్టిస్తున్నారని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ ఆరోపించారు.

గత పదేళ్లలో ఏనాడైనా కేశినేని నాని విజయవాడ అభివృద్ధి గురించి మాట్లాడరా అని ప్రశ్నించారు. వెనుకబడిన ప్రాంతాల్లో కేశినేని శివనాథ్ పర్యటిస్తున్నారని తెలిపారు. తిరువూరు, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాల్లో యువతకు కేశినేని శివనాథ్ ప్రోత్సహం అందిస్తున్నారని అన్నారు. కేశినేని నాని ఇప్పటికైనా విమర్శలు మాని నైతిక విలువ కాపాడుకోవాలని హితవు పలికారు. ఎన్టీఆర్ జిల్లాలో 7 మంది శాసన సభ్యులు ఈ 11 నెలల్లో కేశినేని శివనాథ్ చేసిన అభివృద్ధి ఏంటో చెబుతామని అన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాకు కేశినేని నాని పదేళ్లలో ఏం చేశారని కొలికపూడి శ్రీనివాస్ ప్రశ్నించారు.

KR TV మన క్రాంతి

బుధవారం 14 మే 2025

# 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

ముస్తాబాద్ ,13 మే ( క్రాంతి న్యూస్ ): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలము పోతుగల్ గ్రామంలో ఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో 13 వ మహాసభ ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి సిపిఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గుంటి వేణు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోర్టుల ను వెంటనే రద్దు చేయాలని సిపిఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గుంటి వేణు డిమాండ్ చేశారు ముస్తాబాద్ మండల పోతుగల్ గ్రామ 13వ మహాసభల సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి అని పిలుపునిచ్చారు కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని అన్నారు. కార్మికులు ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాల నుంచి 29 కార్మిక చట్టాలను విడదీసి నాలుగు లేబర్ కోర్టు చేశారని అన్నారు. కార్మిక వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోర్టులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని అన్నారు. కార్మిక వర్గాన్ని కార్పొరేటుకు కట్టు బానిసలుగా తయారు చేయాలని బిజెపి ప్రభుత్వం చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో అఖిల భారత స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్ సిపిఐ మండల కార్యదర్శి విద్యా నర్సన్న సిపిఐ నాయకుడు అనవేని బూదన్న నీరెడ్డి ఎల్లం అనమేని రాజు మల్లన్న గీత వెంకటేష్ కుర్ర రాజు పరశు రాములు అనంతరాజు కుమ్మరి కనకయ్య రాగం రాజు పాల్గొనడం జరిగింది.



# ఫీల్డ్ చైర్మన్ గా వాసాల జీవరత్నం

కమాన్ పూర్, మే 13 (క్రాంతి న్యూస్ ) : ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా గోదావరిఖని ఫీల్డ్ చైర్మన్ గా పాస్టర్ వాసాల జీవరత్నం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఐఎంఐ సెక్రెటరీ అంకరి కుమార్ ప్రకటించారు. మంగళవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని కల్వరి చర్చిలో జరిగిన ఫీల్డ్ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఇరుగురాల జీవన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా దున్నపోతుల యోబు, సహాయ కార్యదర్శిగా పాస్టర్ పోతరాజు సొలోమోన్, కోశాధికారిగా వేల్పుల ఫీలిప్పు, కార్యవర్గ సభ్యులుగా పాస్టర్ బడికెల సాత్విక్, ఉప్పులేటి నెల్సన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి ఐఎంఐ సెక్రెటరీ అంకరి కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ఇండియా మిషన్ నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ఐఎంఐ మెయిన్ కమిటీ ఎన్నికలకు సిద్ధం కావాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో కమాన్ పూర్ కల్వరి చర్చి పాస్టర్ వడ్డేపల్లి స్వామి దాస్, పాస్టర్లు శ్రీనివాస్ ఐజక్, విక్టర్, దయాకర్ లతోపాటు సంఘ పెద్దలు విశ్వాసులు పాల్గొన్నారు




# రాష్ట్ర రెవెన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రిని కలిసిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఓడితల ప్రణవ్..

హుజురాబాద్ మే 13( క్రాంతి న్యూస్ ): ఇందిరమ్మ ఇళ్ల విషయంలో హుజురాబాద్ నియోజకవర్గానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని,ప్రస్తుతం ఇచ్చిన ఇళ్ళతో పాటు రెండవ విడుత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ విషయంలో ఎక్కువ కేటాయించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్. మంగళవారం మంత్రి కార్యాలయంలో ఆయన్ని కలిసిన అనంతరం ఇందిరమ్మ



ఇళ్లకు సంభందించి విషయాలపై చర్చించారు. ఇళ్ల ఎంపిక విషయంలో పారదర్శకత పాటించామని,అర్హులైన ప్రతి లబ్దిదారునికి ఇంటి నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఒక్క లబ్ధిదారునికి కూడా ఇల్లు ఇవ్వలేదని,డబుల్ బెడ్ రూమ్ పేరుతో నియోజకవర్గంలో ఒక్క ఇళ్లు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెట్టారని, ప్రజలకు మంచి చేయాలని ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంటే రాజాకీయ ఉనికి కోసం ఆటంకాలు సృష్టించాలని ప్రజలని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. దీనిపై ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా ఇళ్ల ఎంపిక జరుగుతుందని,దళితులకు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ముందు ఉంటామని, ఇళ్ల నిర్మాణ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, దళారి వ్యవస్థ లేకుండా చూస్తున్నామని, ఎవరైనా డబ్బులు ఇవ్వమని అడిగితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఆల్విన్ కాలనీ డివిజన్ లో సుడిగాలి పర్యటన చేసిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



ఆల్విన్ కాలనీ,13 మే (క్రాంతి న్యూస్ ): సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రధాన రహదారి, ఎన్టీఆర్ నగర్ ఉషముళ్ళపూడి రోడ్డు లో పలుచోట్ల వరదనీరు రోడ్డు మీద ప్రవహించడంతో వాహనదారులకు ఇబ్బంది అవుతుందన్న విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హుటాహుటిన అక్కడకు చేరుకుని జి.ఎచ్.ఎం.సి సిబ్బందితో వరదనీటిని క్లియర్ చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి డ్రైనేజీ మ్యాన్ హోల్స్ నుండి రోడ్లపై ప్రవహిస్తున్న వరదనీరుని వెంటనే సిబ్బందితో తొలగించడం జరిగిందని అన్నారు. ప్రదానరహదారి కావడంతో వాహనదారులకు ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్ నిలిచిపోకుండా వరదనీటిని క్లియర్ చేయడం జరిగిందని అన్నారు. అకాల వర్షాలతోఎటువంటి ఇబ్బందులు కలిగిన, (ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని , GHMC అధికారులు మరియు మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని అన్నారు. కార్యక్రమంలో జి.ఎచ్.ఎం.సి సిబ్బంది, ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా జరుగుతున్న టి.జీ పాలీసెట్ ప్రవేశ పరీక్ష.

# జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**పాలిసెట్ ప్రవేశ పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**



సిరిసిల్ల ,13 మే (క్రాంతి న్యూస్ ): సిరిసిల్ల జిల్లాలో పాలిసెట్ ప్రవేశ పరీక్ష సజావుగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తంగళ్ళపల్లి, గీతా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న టి.జి.పాలిసెట్ - 2025 ఎంట్రెన్స్ ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.

ఈ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల తరగతి గదులన్నింటిని తిరిగి పరీక్ష విధానాన్ని తనిఖీ చేశారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన సీ.సీ.టి.వి. కెమెరాలు పనితీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు.పాలిసెట్ ప్రవేశ పరీక్ష సజావుగా ప్రశాంతంగా జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.తంగళ్ళపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను త్వరగా పూర్తి చేయాలని ప్రిన్సిపల్ శంకర్ నారాయణ ఆదేశించినారు.అదే విధంగా పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన బోరునకు మోటర్ ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ కోరగా పంచాయతీ సెక్రటరీకి ప్రతిపాదనలు సమర్పించవలసిందిగా ప్రిన్సిపల్ కు తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట (ప్రిన్సిపాల్) చీఫ్ సూపర్డెంట్లు శంకర్ నారాయణ, శారద, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# 10 వ తరగతి ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు సన్మానం





ముస్తాబాద్ ,13 మే (క్రాంతి న్యూస్ ): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మోహిని కుంటగ్రామంలో ప్రాథమిక పాఠశాలలో చదివి ఉన్నత విద్య వివిధ పాఠశాలల్లో చదివి పదవ తరగతి పరీక్ష ఫలితాలల్లో రాణించిన విద్యార్థులకు సన్మానించి అభినందించిన. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు మాజీ సర్పంచ్ కల్వకుంట్ల వనజ

1, పల్లాటి. అరుణ్ కుమార్ 579 మార్కులు
2,పి. లిఖిత 564
3,పి. అక్షిత 564
4, అనుపమ 563
5, జై. వైష్ణవి 548
6,ఎస్. శ్రీనిధి 538
7,ఎం. అక్షయ 535
8,పి. రామ్ చరణ్ తేజ 530
9,ఎన్. సాయి చరణ్ 522
10, చరణ్య 506
11,బి. అక్షయ 490
12,ఎం. హరికృష్ణ 487

పదో తరగతి పరీక్షల్లో రాణించిన విద్యార్థులు మరియు ఇంటర్ ఎంసెట్ లో స్టేట్ 5000 వేల ర్యాంకు సాధించిన బిల్లం సాయి చరణ్యకు ఇంటర్ మొదటి సంవత్సరం బి హేమంత్ 465/470 మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించిన మాజీ రైతుబంధు అధ్యక్షులు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కల్వకుంట్ల గోపాల్ రావు ఈ కార్యక్రమంలో మోహినికుంట మాజీ సర్పంచ్ కల్వకుంట్ల వనజ ఉప సర్పంచ్ నారాయణోజ్ సంధ్య పార్టీ ముస్తాబాద్ మండల ఉపాధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాసరావు మోహినికుంట టిఆర్ఎస్పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎన్ సతీష్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు,శోభ మేడం బాపురెడ్డి ఉపాధ్యాయులు లక్ష్మణ్ గౌడ్ దేవేందర్ రావు, అంజిరెడ్డి, హసీనా మేడం, గిరీష మేడం, మోహినికుంట పాఠశాల చైర్మన్లు మెరుగు జయ శ్రీ, స్రవంతి, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు తదుపరి మాజీ సర్పంచ్ కల్వకుంట్ల వనజ - గోపాల్ రావు దంపతులకు సన్మానం చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు.

# బాధిత కుటుంబానికి ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే

వనపర్తి , 13 మే, (క్రాంతి న్యూస్ ): పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన బూసని అశోక్ కుమారుడు గౌతమ్ ప్రమాదవశత్తు రోడ్డు ప్రమాదంలో కాళ్లను కోల్పోయాడు



ఈ క్రమంలో వైద్యం చేయించుకునేందుకు తమ ఆర్థిక స్తోమత లేదని, వైద్యపరమైన ఆర్థిక సహాయ సహకార అందించాలని కుటుంబ సభ్యులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని కోరడంతో అందుకు స్పందించిన ఆయన ప్రభుత్వ పరంగా చికిత్స నిమిత్తం 1లక్ష 25 వేల రూపాయల ఎల్ ఓ సి ని మంజూరు చేయించారు.

మంజూరైన ఎల్ఓసి ని మంగళవారం ఎమ్మెల్యే హైదరాబాదులోని తన కార్యాలయం లో బాలుడి తండ్రి అశోక్కు అందజేశారు.ఆపద కాలంలో ఆర్థిక స్తోమత లేని తమ కుటుంబానికి ఎమ్మెల్యే అండగా నిలిచారని అడిగిన వెంటనే ప్రభుత్వపరంగా ఎల్ఓసి మంజూరు చేయించి తన కుమారుడికి వైద్యపరమైన సహాయం అందించినందుకు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సరస్వతి పుష్కరాల నిర్వహణ కమిటీ చైర్మన్ గా అవధానుల మోహన్ శర్మ

మంథని, మే 13 (క్రాంతి న్యూస్ ) : సరస్వతి పుష్కరాల నిర్వహణ కమిటీ చైర్మన్ గా అవధానుల మోహన్ శర్మ ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారిచేసినట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతీ పుష్కరాలు నిర్వహణ కమిటీ చైర్మన్ గా మంథని పట్టణానికి చెందిన మాజీ కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ అవధానుల మోహన్ శర్మ ను నియమిస్తూ మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసినట్లు మోహన్ శర్మ తెలిపారు. తన నియామకానికి కృషిచేసిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కాలేశ్వరం లో ఈనెల 12 నుండి 25 వరకు 12 రోజులపాటు జరగనున్న సరస్వతి పుష్కరాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని పుష్కరాలలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.




అవధానుల మోహన్ శర్మ

# తప్పుగా శ్వాస తీసుకుంటే మీకే నష్టం

హెల్త్ న్యూస్ ,13 మే (క్రాంతి న్యూస్ ): ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. తినే తిండి దగ్గర నుంచి పీల్చుకునే గాలి వరకు ప్రతి ఒక్కటి మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపిస్తుంది. మనం ఆరోగ్యంగా ఉన్నామా లేదా అనారోగ్యంగా ఉన్నామా అని శ్వాస విధానం కూడా సూచిస్తుంది. చిన్నప్పటి నుంచి ముక్కు ద్వారానే గాలి పీల్చుకోవాలని చెబుతారు. అయితే, చాలా మంది తప్పుడు విధానంలో శ్వాస తీసుకుంటున్నారు. చాలా మంది ముక్కుకు బదులు నోటి ద్వారా గాలి పీల్చుకుంటారు.

అయితే, ఇది కరెక్ట్ పద్ధతి కాదని నిపుణులు అంటున్నారు. ముక్కుతో కాకుండా నోటి ద్వారా శ్వాస తీసుకోవడం వల్ల మెదడుకు తీవ్ర హాని జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.



**ముక్కు ద్వారా శ్వాస**

మనలో దాదాపు అందరూ ముక్కు ద్వారానే శ్వాస తీసుకుంటారు. ముక్కులో చిన్న వెంట్రుకలు, శ్లేష్మం (జిగట పదార్థం) ఉంటాయి. ఇవి దుమ్ము, పొగ, బ్యాక్టీరియా వంటి విషపూరిత అంశాలను ఫిల్టర్ చేస్తాయి. అంతేకాకుండా ముక్కు ద్వారా వచ్చే గాలి శరీర ఉష్ణోగ్రత ప్రకారం వేడెక్కుతుంది. దీని కారణంగా ఊపిరితిత్తులకు ఎటువంటి షాక్ రాదు. ముక్కు ద్వారా శ్వాస తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారు. ముక్కు ద్వారా కరెక్ట్ పద్ధతిలో శ్వాస తీసుకుంటే కలిగే ప్రయోజనాలు తెలుసుకుందాం.

**ముక్కు ద్వారా శ్వాస తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు**

ముక్కు ద్వారా గాలి పీల్చుకుంటే, నైట్రిక్ ఆక్సైడ్ అనే వాయువు ఉత్పత్తి అవుతుంది. ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఇది శరీరానికి ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతుంది .

ముక్కు ద్వారా లోతైన, సరైన శ్వాస తీసుకోవడం వల్ల కడుపు పనితీరు కూడా మెరుగుపడుతుంది. ఇది ఆహారం బాగా జీర్ణం కావడానికి సాయపడుతుంది. జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. కడుపు ఆరోగ్యం మెరుగ్గా పనిచేస్తుంది.

ముక్కు ద్వారా గాలి పీల్చుకునే వారికి మంచి నిద్ర నాణ్యత ఉంటుంది. అదే సమయంలో, నోటి ద్వారా గాలి పీల్చుకునే వ్యక్తులు నిద్రలో గురక పెట్టడం, తరచుగా మేల్కొనడం వంటి సమస్యలను ఎదుర్కొంటారు.

**నోటి ద్వారా శ్వాస**

మనలో చాలా మంది తెలిసో లేదా తెలియకో ముక్కుతో కాకుండా నోటి ద్వారా శ్వాస తీసుకుంటారు. అయితే, నోటి ద్వారా శ్వాస తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి తీవ్ర హాని జరుగుతుందని నిపుణులు అంటున్నారు. నోటి ద్వారా శ్వాస ఎన్నో సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. ఆ సైడ్ ఎఫెక్ట్ ఏంటో తెలుసుకుందాం.

నోటి ద్వారా శ్వాస తీసుకోవడం వల్ల కలిగే నష్టాలు

నోటి ద్వారా నిరంతరం గాలి పీల్చే అలవాటు దంతాలు, చిగుళ్ల వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది.

నోటి ద్వారా గాలి పీల్చుకుంటే శరీరానికి తగినంత ఆక్సిజన్ అందదు. దీని కారణంగా, త్వరగా అలసిపోయినట్లు అనిపిస్తుంది. మానసిక ఏకాగ్రత కూడా బలహీనపడుతుంది.

ఎవరైనా చిన్నప్పటి నుండి నోటి ద్వారా నిరంతరం గాలి పీలుస్తుంటే , వారి ముఖ నిర్మాణం కూడా ప్రభావితమవుతుంది. దవడ సరిగ్గా అభివృద్ధి చెందదు. దంతాలు వంకరగా మారవచ్చు.

ఎవరైనా నోటి ద్వారా ఎక్కువసేపు గాలి పీలుస్తే, వారి ముఖ ఎముకలు ప్రభావితమవుతాయి.

నోటి ద్వారా శ్వాస తీసుకోవడం వల్ల తలనొప్పి వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అలాగే ముఖ కండరాలతో పాటు మెడలో నొప్పి కూడా వస్తుంది.

నిద్రపోయే సమయంలో నోటి ద్వారా గాలి పీలుస్తే, నోటిని తేమగా ఉంచే లాలాజలం ఎండిపోతుంది. దీనివల్ల దుర్వాసన వస్తుంది.

ఈ చిట్కాలతో సరిగ్గా శ్వాస తీసుకోండి

**నిద్రపోయేటప్పుడు మీ నోరు మూసుకుని ఉండేలా ప్రయత్నించండి.**

రోజంతా, ముక్కు ద్వారా మాత్రమే శ్వాస తీసుకుంటున్నారని నిర్ధారించుకోండి.


ముక్కు మూసుకుపోతూనే ఉంటే, వైద్యుడిని సంప్రదించి చికిత్స పొందండి.

యోగా, ప్రాణాయామంతో శ్వాస సామర్థ్యం కూడా మెరుగుపడుతుంది. అందుకే యోగా, ప్రాణాయామాన్ని లైఫ్‌స్టైల్‌లో భాగం చేసుకోండి.

ముక్కు ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. ఇలా చేయడం వల్ల శ్వాసకోశ ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది.

# సంతాన సఫలతకు వడదెబ్బ

హెల్త్ న్యూస్ ,13 మే (క్రాంతి న్యూస్ ): మాతృత్వ మాధుర్యాన్ని కోరుకునే స్త్రీలకు హీట్‌వేవ్ (వడగాలి) ఉపద్రవంలా మారింది. విపరీతమైన ఎండ మహిళల పునరుత్పత్తి ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని, వేడి వాతావరణం, వడగాలుల కారణంగా మానసికంగా, శారీరకంగా స్త్రీలలో ఒత్తిడి పెరుగుతున్నట్టు వైద్యులు చెబుతున్నారు అధిక ఉష్ణోగ్రతలకు ఎక్కువసేపు గురికావడం వల్ల కార్టిసాల్ వంటి ఒత్తిడిని పెంచే హార్మోన్ల ఉత్పత్తి పెరగడం, స్త్రీలలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్ వంటి హార్మోన్లపై ప్రభావం చూపుతున్నట్టు పేర్కొంటున్నారు. ఈ హార్మోన్ల అసమతుల్యత కారణంగా రుతుక్రమ సమస్యలు ఉత్పన్నమవుతున్నట్టు చెప్పారు. దీని ప్రభావం అండాల విడుదల (ఓవులేషన్)పై పడుతున్నదని.. ఈ రెండు అంశాలు గర్భధారణకు సవాలుగా మారుతున్నట్టు వెల్లడించారు. వేసవిలో జరిగే ఈ మార్పులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉంటే ఇంబాలెన్సెస్ (అసమానతల)ను గుర్తించవచ్చని వైద్యులు అంటున్నారు.



వేసవిలో శరీరం నుంచి చెమట ద్వారా ఎక్కువ ఫ్లూయిడ్స్‌ను కోల్పోతారు. కాబట్టి, ఎప్పటికప్పుడు శరీరానికి అవసరమైన ద్రవ పదార్థాలను తగిన మొత్తంలో తీసుకోవాలని సూచిస్తున్నారు. వీర్యం అండాన్ని చేరడానికి సహాయపడే గర్భాశయ శ్లేష్మం హైడ్రేషన్‌పైనే ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. శ్లేష్మం తక్కువగా ఉన్నా.. లేదా మందంగా ఉన్నా.. అది వీర్యం కదలికకు ఆటంకం కలిగిస్తుందని తెలిపారు. గర్భధారణ కోరుకునే మహిళలు వడగాలుల సమయంలో ప్రతీరోజూ 8 నుంచి 10 గ్లాసుల నీరు తప్పనిసరిగా తాగడం ద్వారా సంతాన సామర్థ్యం పెరుగుతుందని వైద్యులు సూచిస్తున్నారు.

నిద్ర, పౌష్టికాహారం

పునరుత్పత్తికి దోహదపడే హార్మోన్లను నియంత్రించే ప్రక్రియలో నిద్ర కీలక పాత్ర వహిస్తుంది. అయితే, వేసవిలో స్త్రీలకు తగినంత నిద్రపట్టడం కష్టంగా మారుతుంది. నిద్రలేమి కారణంగా మెలటోనిన్ అనే హార్మోన్ స్థాయి తగ్గి అది అండాల విడుదలపై ప్రభావితం చూపుతుందని వైద్యులు తెలిపారు. అందుకే నిద్రపోయేటప్పుడు యూవీ కిరణాలు, సూర్యకాంతి, వేడిని నిరోధించే బ్లాక్ అవుట్ కర్టెన్లు, కాటన్ బెడ్‌షీట్లతోపాటు గది చల్లగా ఉండేలా చూసుకోవాలి.

సంతానోత్పత్తికి కంటినిండా నిద్ర కీలకమని సూచిస్తున్నారు. వేసవిలో ప్రయాణాలు కూడా కొన్నిసార్లు రుతుచక్రాన్ని దెబ్బతీస్తాయని.. ప్రయాణాలతో కలిగే ఒత్తిడి కూడా అండాల విడుదలపై ప్రభావం చూపుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వడగాలుల సమయంలో వేడి కారణంగా ఆకలి తగ్గుతుంది. దీంతో కొన్నిసార్లు తక్కువ పోషక పదార్థాలు ఉన్న ఆహారాన్ని తీసుకుంటారు. సంతానోత్పత్తి పౌష్టికాహారంపై ఆధారపడి ఉంటుంది కాబట్టి, స్త్రీలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సూచిస్తున్నారు.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి

ఫోలిక్ యాసిడ్, ఐరన్, జింక్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు వంటి ముఖ్యమైన పోషకాలు ఆరోగ్యకరమైన అండాల అభివృద్ధికి దోహదపడతాయి. అందువల్ల, ఆయా కాలాల్లో లభించే పండ్లు, ఆకుకూరలు, తృణధాన్యాలు, లీన్ ప్రొటీన్లు ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. హైడ్రేటింగ్ సమస్యలను తప్పించుకోవడానికి కొబ్బరినీళ్లు క్రమం తప్పకుండా తాగాలి. వేసవిలో ఎండవేడి మానసిక ఆరోగ్యంపై సైతం ప్రభావితం చూపుతుంది.

గర్భం దాల్చడానికి ప్రయత్నిస్తున్న స్త్రీలు అప్పటికే భావోద్వేగ ఒత్తిడికి లోనవుతారు. అదనంగా వేసవి కారణంగా ఈ ఒత్తిడి మరింత పెరుగుతుంది. ఇలాంటప్పుడు సోషల్ మీడియాకు దూరంగా ఉండటం, మానసిక ప్రశాంతతకు ప్రాధాన్యం ఇవ్వాలని వైద్యులు చెబుతున్నారు. ఎండలో బయటికి వెళ్లినప్పుడు సన్‌స్క్రీన్ లోషన్లు తప్పనిసరిగా వాడాలని, హైడ్రేటెడ్‌గా ఉండాలని సూచించారు.

# రోజూ ఒక చెంచా తేనె సేవిస్తే ఏమవుతుంది?



హెల్త్ న్యూస్ ,13 మే (క్రాంతి న్యూస్ ): తేనెను సహజ రోగనిరోధక శక్తి కలిగివున్నదిగా చెపుతారు. తేనెను సేవిస్తున్నట్లయితే పలు ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.రోగనిరోధక శక్తిని పెంచడానికి తేనె చాలా మంచిది.యాంటీఆక్సిడెంట్లు, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు సమృద్ధిగా ఉంటాయి. ఉదయం ఖాళీ కడుపుతో నిమ్మరసం తేనెతో కలిపి తాగడం మంచిది.శరీరానికి శక్తిని అందించడంలో తేనె చాలా మంచిది.వ్యాయామం తర్వాత తేనె తాగడం వల్ల శరీరంలో అలసట నుండి ఉపశమనం లభిస్తుంది.తేనె జీవక్రియను పెంచుతుంది, బరువు తగ్గడానికి సహాయపడుతుంది.తేనెలో పాలీఫెనాల్ యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.తేనెను రోజూ సేవించడం వల్ల గుండె జబ్బుల ప్రమాదాన్ని నివారిస్తుంది.

# వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్.. జట్టును ప్రకటించిన ఆస్ట్రేలియా



స్పోర్ట్స్ న్యూస్ ,13 మే (క్రాంతి న్యూస్ ): వచ్చే నెలలో లార్డ్స్‌లో జరగనున్న వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ కోసం ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు ప్లేయర్లను ప్రకటించింది. బ్యాటర్ సామ్ కోన్స్‌టాస్‌కు స్థానం కల్పించారు. స్పిన్నర్ మాట్ కుహనేమాన్, సౌత్ ఆస్ట్రేలియా స్పీడ్ బౌలర్ బ్రెండన్ డగెట్ కూడా ట్రావెల్ రిజర్వ్ ప్లేయర్ల జాబితాలో ఉన్నారు. మొత్తం 16 మంది సభ్యులు ఉన్న బృందాన్ని క్రికెట్ ఆస్ట్రేలియా మంగళవారం ప్రకటించింది. లార్డ్స్‌లో జరగనున్న వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్లో సౌతాఫ్రికాతో ఆస్ట్రేలియా తలపడుతుంది. ఆ మ్యాచ్ ముగిసిన తర్వాత వెస్టిండీస్ టూర్‌కు ఆసీస్ వెళ్తుంది. అక్కడ జూన్, జూలై నెలల్లో మూడు టెస్టుల మ్యాచ్‌ల సిరీస్ ఉంటుంది.

ఆస్ట్రేలియా జట్టుకు ప్యాట్ కమ్మిన్స్ కెప్టెన్‌గా మళ్లీ బాధ్యతలు చేపట్టనున్నాడు. శ్రీలంకతో జరిగిన టూరులో కెప్టెన్సీ నుంచి దూరంగా ఉన్న అతను ఇప్పుడు మళ్లీ ఆ రోల్ పోషించనున్నాడు. తోటి టెస్టు క్రికెటర్లు జోష్ హేజిల్‌వుడ్, కెమరూన్ గ్రీన్ కూడా మళ్లీ జట్టులో కలవనున్నారు. అయితే తుది జట్టులో స్థానం కోసం గ్రీన్, బూ వెబ్‌స్టర్ మధ్య పోటీ ఉండే అవకాశం ఉన్నది.

ప్రస్తుతం హేజిల్‌వుడ్‌కు కాస్త భుజం నొప్పి ఉన్నా.. అతను ఫైనల్ వరకు కోలుకునే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. జూన్ 11వ తేదీన టెస్ట్ చాంపియన్షిప్ ఫైనల్ ప్రారంభంకానున్నది.

# 17న ఐపీఎల్ పునఃప్రారంభం

స్పోర్ట్స్ న్యూస్ ,13 మే (క్రాంతి న్యూస్ ):క్రికెట్ అభిమానులకు శుభవార్త! భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధ వాతావరణం నేపథ్యంలో అర్ధాంతరంగా ముగిసిన ఐపీఎల్ పునః ప్రారంభానికి వేళయైంది. ఇరు దేశాల మధ్య పరిస్థితులు ఒకింత సద్దుమణిగిన వేళ భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) సోమవారం అత్యవసరంగా సమావేశమై ఐపీఎల్ తదుపరి షెడ్యూల్‌ను ఖరారు చేసింది.



కేంద్ర ప్రభుత్వం, సెక్యూరిటీ ఏజెన్సీలు, ఫ్రాంచైజీలతో కలిసి సుదీర్ఘంగా చర్చించిన బీసీసీఐ లీగ్‌లో మిగిలిన మ్యాచ్‌లకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. మిగిలిన 17 మ్యాచ్‌ల కోసం దేశంలో ఆరు వేదికలను ఖరారు చేసింది. ఇందులో బెంగళూరు, ముంబై, లక్నో, జైపూర్, ఢిల్లీ, అహ్మదాబాద్ ఉన్నాయి. ఈనెల 17వ తేదీన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ), కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) మధ్య బెంగళూరులో జరిగే మ్యాచ్‌తో ఐపీఎల్ సందడి మళ్లీ మొదలు కానుంది.

ఈ క్రమంలో రెండు ఆదివారాలు లీగ్‌లో డబుల్ హెడర్ మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఆరు వేదికల్లో హైదరాబాద్‌కు చోటు దక్కలేదు. లీగ్ షెడ్యూల్ ప్రకటించిన బీసీసీఐ..మే 29 నుంచి క్వాలిఫయర్-1తో మొదలయ్యే ప్లేఆఫ్స్ వేదికలను మాత్రం ఇంకా ఖరారు చేయలేదు. మే 30న ఎలిమినేటర్, జూన్ 2న క్వాలిఫయర్-2, జూన్ 3న ఫైనల్ జరుగనున్నాయి.

రానున్న అంతర్జాతీయ సిరీస్‌ల షెడ్యూల్‌ను దృష్టిలో పెట్టుకుని బీసీసీఐ ఐపీఎల్ పూర్తి చేసేందుకు తొందరపడుతున్నట్లు తెలుస్తున్నది. జూన్ 20 నుంచి ఐదు టెస్టుల సిరీస్ కోసం టీమ్‌ఇండియా..ఇంగ్లండ్‌కు బయల్దేరాల్సి ఉంది. ఇదిలా ఉంటే భారత్, పాక్ పరిస్థితులు అదుపులోకి వచ్చిన వేళ లీగ్‌లో విదేశీ ప్లేయర్ల ప్రాతినిధ్యంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఇప్పటికే పలువురు ప్లేయర్ల తమ దేశాలకు పయనమైన సంగతి తెలిసిందే.

# 2027 వన్డే వరల్డ్ కప్‌లో రోహిత్, విరాట్ ఆడరు: సునీల్ గావస్కర్

స్పోర్ట్స్ న్యూస్ ,13 మే (క్రాంతి న్యూస్ ):ఇంగ్లండ్ సిరీస్‌కు ముందు టెస్ట్ క్రికెట్‌కు రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ రిటైర్‌మెంట్ ప్రకటించి అభిమానులందరినీ విస్మయానికి గురి చేశారు. వీరిద్దరూ ఇప్పటికే పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. ఇకపై కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగనున్నారు. తనకు 2027 వన్డే వరల్డ్ కప్ ఆడాలని ఆశగా ఉందని విరాట్ కోహ్లీ ఓ సందర్భంలో తన మనసులోని మాటను బయటకు



చెప్పాడు. రోహిత్ శర్మ కూడా వన్డే క్రికెట్‌కు ఎంతో ప్రాముఖ్యం ఇస్తాడు. కానీ వీరిద్దరూ 2027 వరల్డ్‌కప్‌లో ఆడరు అని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ అంటున్నాడు. రోహిత్, విరాట్‌కు ప్రాక్టికల్‌గా ఇది సాధ్యం కాదని అభిప్రాయపడుతున్నాడు.

'రోహిత్, కోహ్లీ వన్డేల్లో అద్భుతంగా ఆడతారు. 2027 వరల్డ్ కప్ విషయానికొస్తే... అప్పటికీ వీరిద్దరిలో ఇప్పటిలానే దూకుడుగా, నిలకడగా ఆడే సత్తా ఉంటుందా?.. అని సెలక్షన్ కమిటీ ఆలోచిస్తుంది. వారిద్దరూ ఆడగలరు అని అనుకుంటే.. వారు 2027 వరల్డ్‌కప్‌నకు ప్రాతినిధ్యం వహిస్తారు' అని సునీల్ గావస్కర్ అన్నాడు. కానీ తన వ్యక్తిగత అభిప్రాయం మాత్రం వేరేలా ఉందని కుండబద్దలు కొట్టాడు. 'నిజాయితీగా చెప్పాలి అంటే... నా అంచనా ప్రకారం రోహిత్, విరాట్ కోహ్లీ 2027 వరల్డ్ కప్ ఆడలేరు. కానీ ఎవరికి తెలుసు... ఒకవేళ బాగా ఆడుతూ, అప్పటికి కూడా సెంచరీల మీద సెంచరీలు చేస్తే మాత్రం వారిని ఆ భగవంతుడు కూడా టీమ్ నుంచి తొలగించలేడు' అని గావస్కర్ అన్నాడు.

# గాయత్రి - ట్రెసా జాలీ జోడీ పునరాగమనం

స్పోర్ట్స్ న్యూస్ ,13 మే (క్రాంతి న్యూస్ ): గాయాల కారణంగా సుదిర్మన్ కప్ ప్రపంచ మిక్స్‌డ్ టీమ్ బ్యాడ్మింటన్ టోర్నీలో ఆడలేకపోయిన భారత మహిళల డబుల్స్ నంబర్‌వన్ జోడీ పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ ద్వయం పునరాగమనం చేయనుంది. థాయ్‌లాండ్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-500 టోర్నీలో గాయత్రి-ట్రెసా జాలీ ద్వయం బరిలోకి దిగనుంది. తొలి రౌండ్‌లో ఒంగ్ జిన్ యి-కార్మెన్ తింగ్ (మలేసియన్) జంటతో గాయత్రి-ట్రెసా ద్వయం తలపడుతుంది.




మరోవైపు పురుషుల సింగిల్స్‌లో భారత స్టార్ షట్లర్ లక్ష్యసేన్ సహా యువ బ్యాడ్మింటన్ తారలు ఆయుశ్ షెట్టి, ఉన్నతి హుడాలు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటారు. నేడు క్వాలిఫయింగ్ పోటీలు జరుగుతాయి. 20 ఏళ్ల ఆయుశ్, 17 ఏళ్ల ఉన్నతిలు తమ జోరు కొనసాగించేందుకు పట్టుదలతో ఉన్నారు. గతవారం జరిగిన చైనీస్ తైపీ ఓపెన్‌లో ఈ ఇద్దరు సెమీఫైనల్స్ చేరి భారత బ్యాడ్మింటన్ భవిష్యత్‌కు కొత్త ఊపిరిలూదారు.

అయితే ఈ టోర్నీలో వీరిద్దరు క్వాలిఫయింగ్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. ఆయుశ్, ఉన్నతిలు ఉన్న ఫామ్ దృష్ట్యా మెయిన్ 'డ్రా' చేరడం ఏమంత కష్టం కాదు. తొలి మ్యాచ్‌లో ఆయుశ్ ఫిన్‌లాండ్‌కు చెందిన జొకిమ్ ఒల్టార్ఫ్ తో, మహిళల క్వాలిఫయర్స్‌లో ఉన్నతి... స్థానిక ప్లేయర్ తమోన్‌వన్ నితిటిక్‌రాయ్‌తో తలపడతారు. బుధవారం జరిగే మెయిన్ 'డ్రా' తొలి మ్యాచ్‌లో భారత స్టార్ లక్ష్యసేన్ ఐర్లాండ్ ఆటగాడు ఎన్‌హత్ నెన్‌గుయెన్‌ను ఎదుర్కొంటాడు.

గాయం నుంచి కోలుకోకపోవడంతో సుదిర్మన్ కప్‌కు దూరంగా ఉన్న లక్ష్యసేన్ తాజా టోర్నీ ద్వారా తన ఫిట్‌నెస్‌ను పరీక్షించుకోనున్నాడు. మరో మ్యాచ్‌లో నిలకడగా రాణిస్తున్న ప్రియాన్ష రజావత్... అల్వీ ఫర్హాన్ (ఇండోనేసియా)తో తలపడతాడు. మహిళల సింగిల్స్‌లో భారత మేటి షట్లర్ మాళవిక న్సోద్... తుర్కియేకు చెందిన నెస్లిహన్ యిగిత్‌తో జరిగే తొలి రౌండ్ పోరుతో థాయ్ ఓపెన్‌ను ప్రారంభించనుంది. మిగతా మ్యాచ్‌ల్లో మాజీ జాతీయ చాంపియన్ అనుపమకు మొదటి రౌండ్లోనే గట్టి సవాల్ ఎదురవుతోంది. ఆమె మాజీ ప్రపంచ చాంపియన్ రత్చనోక్ ఇంతనాన్

# ముగిసిన భారత్ పోరు



స్పోర్ట్స్ న్యూస్ ,13 మే (క్రాంతి న్యూస్ ):వరల్డ్ స్క్వాష్ చాంపియన్‌షిప్స్‌లో భారత్ పోరాటం రెండో రౌండ్‌కే ముగిసింది. సింగిల్స్ విభాగాల్లో నలుగురు ప్లేయర్లు బరిలోకి దిగినా ఒక్కరు కూడా ముందంజ వేయలేకపోయారు. మహిళల సింగిల్స్‌లో అన్హత్ సింగ్‌తో పాటు పురుషుల సింగిల్స్‌లో అభయ్ సింగ్, వీర్ ఛత్రోని, రమిత్ టాండన్ ఓటములపాలై ఇంటిబాట పట్టారు.

# సినిమా న్యూస్





## దేశానికి సైనికులనిచ్చే అమ్మలకు కునుకు ఉండదు: అలియాభట్

పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, పాక్ రెచ్చగొట్టే చర్యలు వంటి పరిణామాలతో దేశం ఒకరకమైన ఉద్విగ్న పరిస్థితులను ఎదుర్కొంది. సైన్యం పాక్‌కు దీటుగా బదులిచ్చినందుకు దేశ ప్రజలు గర్వపడ్డారు. కానీ ఆ సైనికులను పంపిన తల్లులు మాత్రం అనుక్షణం ఊపిరి బిగపట్టుకొని, తమ బిడ్డ కోసం కలవరపడుతూనే ఉన్నారు.. ఉంటారు. ఇదే విషయాన్ని ప్రముఖ బాలీవుడ్ నటి అలియాభట్ ఒక ఎమోషనల్ పోస్టు ద్వారా వ్యక్తంచేశారు.

“కొన్ని రోజులుగా పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. నిశ్శబ్దమే వినిపించింది. అంతా ఆందోళన. ప్రతి మాట, వార్త వెనక ఒకరకమైన టెన్షన్. ఆదివారం రోజు మనమంతా మదర్స్ డేను సంతోషంగా చేసుకున్నాం. ఆలింగనాలు ఇచ్చి పుచ్చుకున్నాం. దేశ రక్షణ కోసం హీరోలను పెంచిన తల్లుల గురించి ఆలోచించకుండా ఉండలేకపోయా. వారిది అంతులేని త్యాగం. ప్రతి సైనికుడి యూనిఫామ్ వెనక నిద్ర లేని రాత్రులు గడిపే అతడి తల్లి ఉంటుంది. తన బిడ్డకు ఏ రాత్రి జోలపాటలా ఉండదని ఆ తల్లికి తెలుసు. అనిశ్చితి.. ఒత్తిడితో కూడిన ఆ నిశ్శబ్దం ఏ క్షణమైనా బద్దలు కావొచ్చు. కానీ.. ప్రతి రాత్రి ఉద్రిక్తతలు లేని ప్రశాంతతను కోరుకుంటున్నాం. ఆ తల్లిదండ్రుల ధైర్యం ఈ దేశాన్ని ఎంతగానో కదిలిస్తోంది. పంటి బిగువున బాధను నొక్కిపెట్టిన వారికి ప్రతిక్షణం అండగా ఉంటాం. మా రక్షకుల కోసం, ఈ దేశం కోసం కలిసి నిలబడతాం. జైహింద్” అంటూ సుదీర్ఘ పోస్టు పెట్టారు.


గతనెల 22న పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది పౌరులు మృతిచెందిన విషయం తెలిసిందే. అందుకు ప్రతీకారంగా భారత ఆర్మీ ‘ఆపరేషన్ సిందూర్’ పేరిట మెరుపుదాడులకు దిగింది. ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. కానీ పాక్ మాత్రం రెచ్చగొట్టే చర్యలకు యత్నించింది. నేరుగా ఎదుర్కోలేక అసత్య ప్రచారానికి పాల్పడింది. కానీ వాటన్నింటికి మన సైన్యం దీటుగా బదులిచ్చింది

## ‘బ్యాడ్‌బాయ్ కార్తీక్’ పూర్తి చేశాడు




నాగశౌర్య కథానాయకుడిగా... శ్రీ వైష్ణవి ఫిలింస్ పతాకంపై తెరకెక్కుతున్న చిత్రం ‘బ్యాడ్‌బాయ్ కార్తీక్’. విధి కథానాయిక. రామ్ దేశినా (రమేశ్) దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీనివాసరావు చింతలపూడి నిర్మాత. ఈ సినిమా చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమా విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తామని సినీ వర్గాలు తెలిపాయి. సముద్రఖని, సీనియర్ నరేశ్, సాయికుమార్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్‌కుమార్, వెన్నెల కిశోర్, బ్రహ్మాజీ, పృథ్వీ, అజయ్, ప్రియ, నెల్లూరు సుదర్శన్, కృష్ణుడు, చమక్‌చంద్ర, శివన్నారాయణ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: హారిస్ జైరాజ్, కళ: రామాంజనేయులు, కూర్పు: కోటగిరి వెంకటేశ్వరరావు, ఛాయాగ్రహణం: రసూల్ ఎల్లోర్.

## తమిళ దర్శకుడితో నాగ్ మూవీ.!



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు నాగార్జున ప్రస్తుతం ధనుష్ హీరోగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ‘కుబేర’ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం జూన్ 20న విడుదల కానుంది. అలాగే, సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న ‘కూలీ’లోనూ నాగార్జున ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ రెండు భారీ ప్రాజెక్ట్‌లలో నటిస్తున్న నాగార్జున తదుపరి చిత్రంపై సోషల్ మీడియాలో పలు ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం, నాగార్జున ఇటీవల ఒక యువ తమిళ దర్శకుడు చెప్పిన కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలుస్తుంది. తమిళ దర్శకుడు ‘నిథం ఓరు వానమ్’ (తెలుగులో ఆకాశం) సినిమా ఫేం కార్తీక్ నాగ్‌కి కథ వినిపించినట్లు సమాచారం. అయితే, ఈ విషయంపై చిత్ర నిర్మాతలు ఇంకా అధికారికంగా స్పందించాల్సి ఉంది. రానున్న రోజుల్లో ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ఒకవైపు వరుస చిత్రాలతో బిజీగా ఉన్న నాగార్జున, మరోవైపు యువ దర్శకులతో కలిసి పనిచేయడానికి ఆసక్తి చూపుతుండటం ఆయన అభిమానులకు ఆనందాన్ని కలిగిస్తోంది. కార్తీక్ వంటి ప్రతిభావంతుడైన దర్శకుడితో నాగార్జున జత కడితే ఎలాంటి సినిమా వస్తుందో చూడటానికి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ‘పూరి సేతుపతి’ ప్రాజెక్ట్‌లో విద్యా బాలన్?

టాలీవుడ్ సంచలన దర్శకుడు పూరి జగన్నాథ్ తన తదుపరి పాన్-ఇండియా ప్రాజెక్ట్ కోసం కోలీవుడ్ స్టార్ విజయ్ సేతుపతితో కలిసి పనిచేయనున్న విషయం తెలిసిందే. ‘పూరి సేతుపతి’ అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రంలో ఈ చిత్రంలో జాతీయ అవార్డు గ్రహీత, సీనియర్ నటి టబు కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా, ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ విద్యా బాలన్ కూడా నటించనున్నట్లు ఫిల్మ్ సర్కిల్‌లో జోరుగా వార్తలు వినిపిస్తున్నాయి.



లేటెస్ట్ రిపోర్ట్స్ ప్రకారం, పూరి జగన్నాథ్ ఈ సినిమాలో విద్యా బాలన్ కోసం ఒక శక్తివంతమైన పాత్రను ప్రత్యేకంగా రూపొందించారట. ఆమె ఈ చిత్రంలో ఒక రాజకీయ నాయకురాలిగా కనిపించనున్నట్లు సమాచారం. అయితే, ఈ విషయంపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడాల్సి ఉంది. ఇదివరకే ఈ సినిమాలో ప్రముఖ నటీనటులైన రాధికా ఆప్టే, నివేత థామస్ మరియు మలయాళ స్టార్ ఫహద్ ఫాజిల్ ముఖ్య పాత్రల కోసం చర్చలు జరుపుతున్నట్లు వార్తలు వచ్చాయి. దీంతో ఈ చిత్రం భారీ తారాగణంతో రూపొందనుందని తెలుస్తోంది. ఈ చిత్రం తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం మరియు హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది. పూరి జగన్నాథ్ మరియు విజయ్ సేతుపతి కెరీర్‌లో ఇది ఒక ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌గా నిలువనుంది. పూరి జగన్నాథ్ తన నట-నిర్మాత ఛార్మి కౌర్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. చిత్రం గురించిన మరిన్ని అధికారిక వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. ప్రొడక్షన్ కూడా త్వరలోనే ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ క్రేజీ కాంబినేషన్‌తో వస్తున్న ఈ చిత్రంపై సినీ అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

## మహాభారతంలో అర్జునుడిగా?




పుష్ప ఫ్రాంచైజీ తర్వాత అల్లు అర్జున్ ఇమేజ్ పూర్తిగా మారిపోయింది. బన్నీ విషయంలో దేశవ్యాప్తంగా ఉన్న లెజెండరీ యాక్టర్ల దృక్కోణంలో కూడా మార్పు వచ్చింది. జాతీయ ఉత్తమనటుడిగా ఎంపిక కావడం, లెజెండ్ అమితాబ్ సైతం బన్నీని పొగడటం ఇవ్వన్నీ కూడా అందుకు కారణాలు కావొచ్చు. దేశంలో వందలకోట్లతో నిర్మించే భారీ ప్రాజెక్టులన్నీ ఇప్పుడు బన్నీవైపు చూస్తున్నాయి. రీసెంట్‌గా అట్లీ సినిమా పనిమీద ముంబయ్ వెళ్లిన బన్నీనీ.. బాలీవుడ్ స్టార్ అమీర్‌ఖాన్ కలిశారు. ఇది పూర్తిగా ప్రొఫెనల్ మీటింగ్ అని తెలుస్తున్నది. అమీర్‌ఖాన్ తన ‘మహాభారతం’ ప్రాజెక్ట్ కోసమే అల్లు అర్జున్‌ని కలిశారని బీటౌన్ టాక్. ఇందులో శ్రీకృష్ణుడిగా తానే నటిస్తానని ఆమీర్‌ఖాన్ గతంలోనే ప్రకటించారు. ఈ ప్రెస్టేజియస్ ప్రాజెక్ట్‌లో అర్జునుడి పాత్రను బన్నీతో చేయించాలని అమీర్‌ఖాన్ భావిస్తున్నారట. అందుకే బన్నీని ఆయన కలిశారట. ఈ సినిమాను ఐదు భాగాలుగా తీయాలనేది అమీర్ డ్రీమ్. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. తొలి భాగాన్ని సంజయ్‌లీలా బన్సాలీ దర్శకత్వం వహిస్తారట. ఈ మధ్యకాలంలో సంజయ్ కూడా ఒకట్రెండుసార్లు ముంబయ్‌లో బన్నీని కలిశారు. దీంతో ‘మహాభారత్’ ప్రాజెక్ట్ కోసమే ఈ మీటింగులని తెలుస్తున్నది. అల్లు అర్జున్‌తో త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఓ పౌరాణిక చిత్రాన్ని నిర్మించనున్నట్టు సదరు చిత్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ ఇటీవల ప్రకటించారు. అమీర్‌ఖాన్ స్పీడ్ చూస్తుంటే.. దానికంటే ముందే.. ‘మహాభారతం’లో బన్నీ అర్జునుడిగా పౌరాణిక పాత్రలో కనిపిస్తాడేమోనని పలువురు అభిప్రాయపడుతున్నారు. దక్షిణాదికి చెందిన అగ్ర నటుల్ని ఈ ప్రాజెక్టులో భాగస్వాముల్ని చేయాలని అమీర్ భావిస్తున్నారట. ఇందులోని వివిధ పాత్రలకు సౌత్ నుంచి మరికొందరు హీరోలను కూడాతీసుకునే అవకాశం ఉందని సమాచారం. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో తెలియనున్నాయి.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com